# కర్నూలు | నంద్యాల వార్త

21 సెప్టెంబర్, 2024 శనివారం పేజీలు 4


## సమైక్యత, సమగ్రతలపై విష ప్రచారం

- భారతీయ సౌర విప్లవం సువర్ణ అక్షరాలతో ఉంచేందుకు మోడీ పాలన
- ప్రధానిని అపహాస్యం చేయడం తగదు
- ఇంటియా కూటమి నేతలు పరిమితులను దాటోద్దు

**కర్నూలు విద్య, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:** ఇండియా కూటమి నేతలు, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ భారత సమైక్యతను, సమగ్రతను దెబ్బతీసేలా కుట్రలు చేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నగరూరు రాఘవేంద్ర తెలిపారు. శుక్రవారం నగరంలోని 45, 46 వార్డు ఆశోక్ నగర్‌లో భారతీయ జనతాపార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతితిగా పాల్గొని రిబ్బన్ కట్‌చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి సభ్యత్వాలు చేశారు. ఈసందర్భంగా నగరూరు మాట్లాడుతూ ప్రతిపక్ష నేతలు మనసునిండా విద్వేషం, వ్యతిరేకత నింపుకొని భారతదేశంలో విషప్రచారం చేయడం తగదని, దేశాన్ని అభివృద్ధి వైపు అందరు తీసుకెళ్లాలని చుస్తుంటే విద్వేషం నింపుకున్న ఇండియా కూటమి నేతలు దేశ సమైక్యతను దెబ్బతీయాలని చూడడం తగదన్నారు. భిన్నత్వం, వాణిజ్యం, సామర్థ్యం భారత్ పనితీరును ప్రపంచ దేశాలు చుస్తున్నాయని భారత్ అత్యుత్తమ గమ్యస్థానంగా భావిస్తున్నారని 21వ శతాబ్దాన్ని చరిత్రలో లిఖీస్తే భారతీయ పౌర విప్లవం సువర్ణ అక్షరాలతో



ఉంటుందన్నారు. దేశ అభివృద్ధి లక్ష్యాల సాధనలో భాగస్వాములు కావాలని అలా కాకుండా భారత ప్రధానిని అపహాస్యం చేస్తే చూస్తు ఊరుకుండే ప్రసక్తే లేదన్నారు.

## మండల ఆదాయం 15% పెంచాలి..

**: మండల అధికారుల కార్యాచరణ వర్క్ షాప్ లో జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య**

**కర్నూలు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త :** జిల్లాలోని మండల ప్రత్యేక అధికారులు , మండల అభివృద్ధి అధికారులు, స్టాటిస్టికల్ ఆఫీసర్లు మరియు అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్లు అందరూ కలిసి మండలాల స్థూల ఉత్పత్తి పెంచడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య ఆదేశించారు. శుక్రవారం సాయంకాలం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య జిల్లాలోని అన్ని మండలాల స్పెషల్ ఆఫీసర్లు , ఎంపీడీవో లు , స్టాటిస్టికల్ అధికారులు , అసిస్టెంట్ స్టాటిస్టకల్ అధికారులకు వర్క్ షాప్ నిర్వహించారు. ఈ వర్క్ షాప్ లో జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ మీ మండలాలను ఏ విధంగా అభివృద్ధి చేస్తే 15% ఆదాయం ప్రతి సంవత్సరము పెరుగుతుంది, ఆ విధంగా పెరగటానికి ఏ చర్యలు తీసుకోవాలని, ఈ విధంగా ఐదు సంవత్సరాల కొరకు స్థూల ఉత్పత్తిని పెంచటానికి ఏ విధంగా కార్యాచరణ చేసుకోవాలి అనే చర్యలు చేపట్టాలని తెలిపారు. అన్ని మండలాలు 15% ఆదాయం పెంచిన ఎడల జిల్లా మొత్తం ఆదాయం 15% పెరుగుతుందని కావున ప్రతి ఒక్కరూ ఆ విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. దానికి సంబంధించిన కార్యాచరణ తయారు చేసి ఈనెల 30వ తారీకు లోపల సమర్పించవలసిందిగా ఆదేశించినారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ కొన్ని ఉదాహరణలు తెలిపారు... ఒక ప్రాంతంలో టమాటో , పత్తి , మైనింగ్ , వాణిజ్య పంటలు , కళాత్మక ఉత్పత్తులు , చేనేత , అటవీ ఉత్పత్తులు , పర్యాటకం , పరిశ్రమల ఉత్పత్తుల మార్కెటింగ్ చర్యలు మొదలగు ఆదాయము వచ్చే కార్యక్రమాలు జరుగుతూ ఉన్నవి. వాటిని ఇంకా అభివృద్ధి చేసే చర్యలు ఏమి తీసుకోవాలి , ఏ విధంగా తీసుకోవాలి అని మీరు వాస్తవికంగా ఆలోచించి కార్యాచరణ చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రణాళిక అధికారి హిమ ప్రభాకర్ రాజు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఏ విధంగా ప్రణాళిక తయారు చేసుకోవాలి అన్న విషయాలు వివరించారు. ఈ వర్క్ షాప్‌కు ఆదొని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ , సీఈవో నాసర రెడ్డి , జెడి అగ్రికల్చర్ , జిల్లా బీసీ వెల్ఫేర్ , డిడి ఫిషరీస్ , డిపిఓ , హౌసింగ్ పీడీ , హార్టికల్చర్ అధికారి , మండల స్పెషల్ ఆఫీసర్లు మొదలగు అధికారులు పాల్గొన్నారు...

## రిజిస్ట్రేషన్ బదిలీలలో.. పైరవీలా..?

- తమకు కావాల్సిన స్థానాలు ఫిక్స్ అంటున్న అధికారులు
- ఉన్నతాధికారులతో కమిట్మెంట్ అనే ఆరోపణలు
- రాజకీయ సిపారసులు మామూలేనా..



**బదిలీల ప్రహసనం జోరుగా సాగుతోంది. చరమాంకానికి చేరడంతో కొన్ని ప్రభుత్వ విభాగాల్లో పైరవీలు జోరందుకున్నాయి ఎక్కడికక్కడ నాయకుల సిఫార్సు లేఖలు వచ్చి చేరుతున్నాయి. ఇక కొన్ని శాఖల్లో ఉన్నతాధికారుల గల్లా పెట్టెలు నిండుతున్నట్లు విమర్శలు వస్తున్నాయి. అయితే రిజిస్ట్రేషన్ శాఖలో మాత్రం కౌన్సిలింగ్ జరగకముందే కొందరు అధికారులు తమ బదిలీ ఫిక్స్ అయిపోయింది.. అధికారులతో కమిట్మెంట్ చేసుకున్నామని గొప్పలు చెబుతున్నట్లు చర్చ జరుగుతుంది. బదిలీల కార్యక్రమం జరకముందే లోలోపల వారి బదిలీలకు సంబంధించి అధికారులు హామీలు ఇచ్చారా.. అది ఎలాంటి ఒప్పందాలు.. అనే విషయం హాట్ టాపిక్‌గా మారిపోయింది.**

**కర్నూలు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త :** రిజిస్ట్రేషన్ విభాగంలో డిఐజీలు, జిల్లా రిజిస్ట్రార్లు బదిలీలు పూర్తయిపోయాయి. ఇప్పుడు సబ్ రిజిస్ట్రార్లు, సీనియర్ అసిస్టెంట్ల బదిలీలు జరగనున్నాయి. అందుకు సంబంధించి తాజాగా గైడ్లైన్స్ బయటకు వచ్చాయి. అధికారికంగా ఐజీ కార్యాలయం నుంచి డీఐజీ కార్యాలయాలకు మెయిల్ ద్వారా గైడ్లైన్స్ రావాల్సి ఉంది. బయటకు వచ్చిన మార్గదర్శకాల ప్రకారం రెండు సంవత్సరాల కాల పరిమితి పూర్తయిన వారికి బదిలీలు జరగనున్నాయి. ఆ క్రమంలో ఉమ్మడి జిల్లాలో చాలామంది సబ్ రిజిస్ట్రార్లు, సీనియర్ అసిస్టెంట్లు బదిలీలకు సిద్ధంగా ఉన్నారు. వారందరికీ కర్నూలు డిఐజి కార్యాలయంలో బదిలీలకు సంబంధించిన కార్యక్రమం జరగనుంది. ఈ విషయంపై ఇప్పటికే కొందరు రాజకీయ నాయకులు సిఫార్సు లేఖలు ఇచ్చినట్లు చర్చ జరుగుతుంది. యూనియన్‌ల ఆధ్వర్యంలో కూడా బదిలీలకు సంబంధించి ఉన్నతాధికారులతో చర్చలు జరిగినట్లు కూడా తెలుస్తోంది. గతంలో ఐజిగా రామకృష్ణ ఉన్న సమయంలో బదిలీలు, డిప్యూటేషన్లు ఐజీ కార్యాలయం నుంచి జరిగాయని చర్చ జరుగుతున్న విషయం తెలిసిందే. అదేవిధంగా ప్రస్తుతం కూడా ఐజి, డిఐజి కార్యాలయాల్లో కూడా కొందరు బదిలీలకు సంబంధించి ఉన్నతాధికారులతో చర్చలు జరిపారా అనే అనుమానాలు వస్తున్నాయి. అందుకు కారణం కూడా ఉంది. కొందరు ఉద్యోగులు బదిలీల కార్యక్రమం జరగకముందే తమ బదిలీ ఫలానా స్థానానికి ఫిక్స్ అయింది అంటూ చెబుతున్నట్లు వినిపిస్తోంది. దీంతో ఆయా ఉద్యోగులు ఉన్నతాధికారులతో కమిట్మెంట్ చేసుకున్నారా అని అనుమానాలు వస్తున్నాయి.

కొందరు సబ్ రిజిస్ట్రార్లు ఈ మధ్యకాలంలో అక్రమ రిజిస్ట్రేషన్లు చేశారు. అలాంటి వారిపై చర్యలు తీసుకోవడంలో ఇప్పటికి ఉన్నత అధికారులు విఫలమయ్యారు. తాజాగా కల్లూరు సబ్ రిజిస్టర్ ఆదొని ప్రాంతంలోని ఒక రిజిస్ట్రేషన్‌ను ఎనీవేర్ కింద తప్పుడు డాక్యుమెంట్లతో రిజిస్ట్రేషన్ చేశారని వివాదం రేగిన విషయం తెలిసిందే ఆ విషయంలో ఉన్నతాధికారులు చర్యలు తీసుకోలేకపోయారని చర్చ జరుగుతోంది. ఆ విషయంలో ఉన్నతాధికారులు ఏం చర్యలు తీసుకుంటున్నారనే విషయం ఆసక్తికరంగా ఉంది. అదేవిధంగా మరికొందరు సబ్ రిజిస్ట్రర్లు కూడా వివాదాస్పద రిజిస్ట్రేషన్లు చేశారు. వారందరికీ ఈ బదిలీల్లో ఎలాంటి ఎలాంటి స్థానం కల్పిస్తారనే విషయంపై అందరి దృష్టి ఉంది. వివాదాస్పద రిజిస్ట్రేషన్లు చేసిన వారిని తిరిగి వారు పనిచేస్తున్న స్థానాల్లో లేదా ప్రైమ్ ఏరియాల్లో ఉంచి వారిని మరింత ప్రోత్సహిస్తారా... లేక వారు చేసిన వివాదానికి పనిష్మెంట్‌గా వారిని చిన్నచిన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు పంపిస్తారా.. అనే విషయంపై ప్రజా సంఘాల నేతలు, రాజకీయ నాయకులు ఆసక్తికరంగా చూస్తున్నారు. ఏది ఏమైనా బదిలీలు జరగకముందే బదిలీల స్థానాలు ఫిక్స్ అయిపోయాయని చర్చ జరుగుతున్న నేపథ్యంలో బదిలీలు ఏ విధంగా జరుగుతాయి... ఎంతటి పారదర్శకతను ప్రదర్శిస్తాయి అనే విషయం ఆసక్తికరంగా ఉంది.

## టీడీపీతోనే అభివృద్ధి సాధ్యం..

**- టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్**

**హాలహర్వి, సెప్టెంబర్20, ప్రభాతవార్త;** టీడీపీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్ అన్నారు. వంద రోజుల పాలన పూర్తి కావడంతో ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని శుక్రవారం మండలకేంద్రమైన హాలహర్విలో చేపట్టారు. ఇందులో భాగంగా మొక్కలు నాటి నీరు పోశారు. పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వంద రోజులు అయ్యిందని తెలిపారు. అదికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే సీఎం చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నారని ఆయన తెలిపారు. అనంతరం కర పత్రాలను ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ బేవినహాల్ సుధాకర్, టీడీపీ యువనేత ప్రహ్లాదరెడ్డి, నాయకులు శ్రీధర్, సర్పంచ్ మల్లికార్జున, నరసప్ప తదితరులు పాల్గొన్నారు.





## కొలిచిన వారికి కొంగు బంగారం చింతలాముని నల్లారెడ్డి

**: రేపటి నుంచి ఐదు రోజుల పాటు గోనెగండ్లలో దశిమి మహోత్సవం**

**గోనెగండ్ల సెప్టెంబరు 20 ప్రభాతవార్త**



కొలిచివారికి కొంగు బంగారంగ, భక్తుల కొర్కెల తీర్చే కలియుగదైవంగా చింతలాముని నల్లారెడ్డిస్వాములు వారికి భక్తులు నమ్ముతారు భాద్రపద మాసంలో ఆదోని డివిజన్‌లో అత్యంత వైభంగా జరిగే ఉత్సవాల్లో గోనెగండ్ల దశిమి ఉత్సవానికి ప్రత్యేక ఉంది. ఈ ఉత్సవాలను భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తారు. ఇప్పటికే స్వామి వారి ఆలయాన్ని ప్రత్యేక రంగులతో అలంకరించారు. దశిమి మహోత్సవం ఈనెల 22నుంచి 26వ తేదీ వరకు జరుగును. 22వ తేదీన రాత్రి 2గంటలకు పల్లకి సేవతో స్వామి వారి ఉత్సవాలు ప్రారంభమవుతాయి. 23వ తేది దశిమి ఉత్సవం జరుగును 24వతేదిన సాంస్కృతిక కార్యక్రమాలు, 25వతేదిన పారువేట ఉత్సవం, 26వ తేదిన ఆరాధన ఉత్సవంతో స్వామివారి దశిమి ఉత్సవం ముగుస్తుంది.

**స్వామి వారి జీవిత చరిత్ర:**

చింతలాముని, నల్లారెడ్డి స్వాములు ఇద్దరు గురుశిష్యులు వారు చిన్న నాటి నుంచి చూపిన మహిమలను ఈప్రాంతవాసులు కథలుగా చెప్పుకుంటారు. 22వ తేదిన తెల్లవారు జామున జరుగు స్వామి వారి ఆశ్వసేవా ఎంతో ప్రాముఖ్యతను చోటుచేసుకుంది. ఆశ్వంను సాక్షత్తు స్వామి వారి రూపంగా భక్తులు కొలుస్తారు. స్వామి వారి ఆశ్వాన్ని ప్రత్యేకంగా అలంకరించి దేవాలయంలో పూజలు చేస్తారు. అనంతరం రాత్రి 2 గంటలకు ఓబులేష్ స్వామి దేవాలయం నుంచి ఆశ్వాన్ని మేళతాళలతో ఊరేగిస్తు చింతలాముని నల్లారెడ్డి స్వామి దేవాలయం కు చేరుకుంటారు. ఆ దారిలో భక్తులు ఆశ్వాన్ని పళ్లు, పూలు సమర్పిస్తారు. ఆశ్వం కదిలే కదలికలను బట్టి ఆఏడాది పాడి పంటలు ఉంటాయిని భక్తులు నమ్మకం.

**భక్తులకు ప్రత్యేక సదుపాయాలు :**

ఏపీ నుంచి కాక కర్ణాటక, తెలంగాణ, మహారాష్ట్ర నుంచి వేలాది మంది భక్తులు ఈ వేడుకలకు హాజరవుతారు. కావున వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా దేవాలయ నిర్వహకులు ప్రత్యేక సదుపాయాలు ఏర్పాటు చేశారు. ఉచిత బోజన సౌకర్యం, రాత్రి బస కార్యక్రమాలు చేపట్టారు. ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా సీఐ గంగాధర్ ప్రత్యేక బందోబస్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు..

## చంద్రబాబు ఇచ్చిన మాట.. నేరవేరేనా..!

- : టిడిపిని గెలిపిస్తే ప్రజలకు సెంటున్నర స్థలమిస్తామని హామీ
- : డోన్ నుండి టిడిపి అభ్యర్ధి కోట్లను గెలిపించిన ప్రజలు
- : సెంటున్నర స్థలం హామీపై వ్యక్తం అవుతున్న అనుమానాలు
- : ప్యాపిలిలో కనిపించని ఇంటిస్థలం ఊసు.. ఎన్నికల స్టంటేనా..

**ప్యాపిలి సెప్టెంబరు20(ప్రభాతవార్త):** అధికార పీఠం అధిరోహించడానికి నాయకులు నోటికి వచ్చిన హామీలను గుప్పిస్తారు. అందలం ఎక్కిన తరువాత హామీలతో తమకు సంబంధం లేదనే విధంగా వ్యవహరిస్తారు. ఎన్నికల సమయంలో ఓట్ల కోసం అలవికాని సాధ్యం కాని హామీలను పుంఖాను పుంఖాలుగా ప్రకటిస్తారు. తారతమ్యబేధాలు లేకుండ ఎన్నికలలో తలపడే నాయకులందరు ఇష్టమొచ్చిన రీతిలో హామీలను ప్రకటిస్తారు. ప్రజల ఓట్లతో గద్దెనెక్కిన తరువాత ఎన్నికలలో ఇచ్చిన హామీలకు రెక్కలు రావడంతో పాటు నిబంధనల పేరుతో నీరుగార్చడంలో నేతలు సిద్ధహస్తులని చెప్పవచ్చు. ఓట్ల సమయంలో అందరు కావాలి.. పథకాల అమలులో మాత్రం నిబంధనలను సాకుగా చూపిస్తారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలోని అత్యంత రాజకీయ ప్రాధాన్యత కలిగిన డోన్ నియోజకవర్గంలో ఎన్నికల సమయంలో టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ఇచ్చినహామీ అమలుకు నోచుకుంటుందా అని ప్రజలలో నెలకోన్న సంశయాలపై ప్రభాతవార్త కథనం. నియోజకవర్గంలో ప్యాపిలి, బేతంచెర్ల, డోన్ మండలాలు ఉన్నాయి. టిడిపికి కంచుకోటగా ఉన్న డోన్ నియోజకవర్గంలో వరుసగా రెండు ఎన్నికలలో సైకిల్ ఓటమి పాలైంది. దీనికి తోడు



నియోజకవర్గ రాజకీయాలను శాసించే కెయి, కోట్ల కుటుంబాలు దూరంగా ఉండటంతో నియోజకవర్గ ఇన్‌చార్జీగా ధర్మారం సుబ్బారెడ్డిని ప్రకటించిన సందర్భంగా డోన్, జలదుర్గంలో నిర్వహించిన బహిరంగసభలో టిడిపి నుండి ధర్మారంను బరిలో దింపుతున్నామని, సుబ్బారెడ్డిని గెలిపిస్తే ప్రజలకు సెంటున్నర స్థలం ఇస్తామని చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారు. అయితే ఎన్నికల సమయంలో టిడిపి అభ్యర్థిగా కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డిని రంగంలోకి దింపారు. ఎన్నికల ప్రచార సమయంలో కూడ టిడిపి అభ్యర్థి కోట్లను గెలిపిస్తే ప్రజలకు తప్పకుండ సెంటున్నర స్థలమిస్తామని నియోజకవర్గంలో నిర్వహించిన బహిరంగసభలో టిడిపి నాయకులు హామీ ఇచ్చారు. చంద్రబాబు ఆశించిన విధంగా డోన్‌లో టిడిపి అభ్యర్థి కోట్లకు విజయాన్ని అందించారు. రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం రావడం, డోన్‌లో టిడిపి తరుపున కోట్ల గెలవడంతో సెంటున్నర స్థలం వస్తుందని ప్రజలు ఆశలు పెట్టుకున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలు గడిచినప్పటికి సెంటున్నర స్థలం ఊసే ఎత్తకపోవడంపై ప్రజలకు అనుమానాలు కలుగుతున్నాయి. కూటమి ప్రభుత్వ హయంలో సెంటున్నర స్థలం వస్తుందనే ఆశలలో బేతంచర్ల, ప్యాపిలి, డోన్ మండలాల ప్రజలు ఉన్నారు. అయితే ఆ దిశగా ఎటువంటి ప్రయత్నాలు కనిపించడం లేదు. దీనితో నియోజకవర్గ ప్రజలలో సెంటున్నర స్థలంపై సంశయాలు కలుగుతున్నాయి. ఇప్పటికైన టిడిపి అధినేత చంద్రబాబు ఎన్నికల సమయంలో ఇచ్చిన సెంటున్నర స్థలం హామీని నేరవేర్చడానికి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరారు.

## "పొలం పిలుస్తోంది"తో లాభసాటి వ్యవసాయం - కలెక్టర్

**కర్నూలు, సెప్టెంబరు 20, ప్రభాతవార్త :** వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకే రాష్ట్ర ప్రభుత్వం "పొలం పిలుస్తోంది" అనే కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో వ్యవసాయ అనుబంధ శాఖలకు సంబంధించిన పొలం పిలుస్తోంది పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయం లాభసాటిగా మార్చేందుకే రాష్ట్ర ప్రభుత్వం పొలం పిలుస్తోంది అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి మంగళ, బుధ వారాల్లో వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు, శాస్త్రవేత్తలు, ప్రజాప్రతినిధుల పొలంబాట, పంటల సాగుపై చర్చలు చేయడం జరుగుతుందన్నారు. రైతులకు ఆధునిక వ్యవసాయ సాంకేతిక సమాచార పరిజ్ఞానాన్ని చేరువ చేసి వారికి తెలియజేయడం జరుగుతుందన్నారు. వ్యవసాయ, అనుబంధ శాఖల పథకాలపై అవగాహన కల్పించి క్షేత్ర సమస్యలకు తక్షణ పరిష్కారం సూచించడం జరుగుతుందన్నారు. తక్కువ పెట్టుబడి....అధిక ఉత్పత్తి.. ఎక్కువ నికరాదాయం దిశగా ప్రోత్సహించే దిశగా రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఆదొని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, సిపిఓ హిమ ప్రభాకర్ రాజు, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, ఎపిఎంఐపి పిడి ఉమాదేవి, మత్స్య శాఖ అధికారి శ్యామల, పశు సంవర్ధక శాఖ జెడి శ్రీనివాస్, హార్టికల్చర్ అధికారి రామాంజనేయులు, సేరికల్చర్ అధికారి విజయ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో.. రైతు మృతి

**బనగానపల్లె, సెప్టెంబర్20, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలం నందివర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలో గల పలుకూరు గ్రామంలో ఓ రైతు విద్యుత్‌షాక్‌తో మృతి చెందినట్లు ఎస్ఐ బి.టి.వెంకట సుబ్బయ్య తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు పలుకూరు గ్రామానికి చెందిన రైతు అంగజాల ఎల్ల సుబ్బయ్య(54) గురువారం సాయంత్రం పొలంలో వ్యవసాయం చేయడానికి ఎద్దులకు ఇనుప గుంటను తగిలిస్తుండగా ప్రమాదవశాత్తూ ఇనుప గుంటకు తన పొలం పై వెళ్లిన విద్యుత్ వైర్లు తగిలాయన్నారు. దీంతో అంగజాల ఎల్ల సుబ్బయ్య విద్యుత్‌షాక్‌కు గురై కాలిన గాయాలు కావడంతో కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం బనగానపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరిశీలించి అప్పటికే సుబ్బయ్య మృతి చెందినట్లు తెలిపారన్నారు. ఈ మేరకు శుక్రవారం మృతుడి కుమారుడు అంగజాల ప్రభాకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసట్లున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## సంక్షోబాన్ని అదికమించి విపతులో కూడా ప్రజల కోసం పాటుపడుతున్నాం

**: మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం..**

**గుల్లదుర్తి(కోవెలకుంట్ల) సెప్టెంబరు 20,ప్రభాతవార్త** రాష్ట్రం ఎంతో సంక్షోబంలో ఉన్న దానిని అదిక మించి విపత్తులో కూడ ప్రజల కోసం ప్రజల మధ్య ఉంటు సంక్షేమ పథకాలు అందిస్తున్న చేత ప్రభుత్వం మాదని రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ ,పెట్టుబడులు, మౌళిక వసతుల శాఖ మంత్రి బిసి జనార్ధనరెడ్డి అన్నారు. రాష్ట్రంలో తెలుగు దేశం పార్టి అదికారము చేపట్టి 100 రోజులు అయిన సందర్భముగా ప్రజల కోసం మంచి ప్రభుత్వ అనే కార్యక్రమమునకు శ్రీకారము చుట్టింది. అందులో బాగంగా రాష్ట్రం వ్యాప్తంగా ఉన ్న అన్ని నియోజక వర్గాలో ఇది మంచి ప్రభుత్వం ప్రజా వేదిక కార్యక్రమం నిర్వహించారు ఇందులో బాగంగనే బనగానపల్లె నియోజక వర్గంలోని గుల్లదుర్తి గ్రామంలో ఈ కార్యక్రమం నిర్వహించగా ఇందులో రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి బిసి జనార్ధనరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భముగా అక్కడే మొక్కలు నాటారు. అలాగే వ్యవసాయ శాఖ చేపట్టుతున్న కార్యక్రమాలపై వాల్‌పోస్టులను అవిస్కరించారు. అనంతరము ఏర్పాట్లు చేసిన ప్రజా వేదిక కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ మా ప్రభుత్వం చేతల ప్రభుత్వం కాదని ఏదైన చెప్పామంటే దానిని చేసే ప్రభుత్వ మన్నారు. అందులో బాగమే ఎన్నికల ప్రచారములో పించను రూ 4000అని చెప్పారు. అలాగే పెండింగు 3000కలిపి మొదటి నెలలో రూ 7000 అందించామని చెప్పారు. అనంతరము ఒకే పర్యాయం రూ 1000పెంచి ప్రతి నెల రూ 4000 అందిస్తున్నామని చెప్పారు. అలాగే రాష్ట్రంలో ఎన్నో అర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కూడా వాటిని అదికమించి ప్రజలకు ఇచ్చిన మాట తప్పకుండా చేస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వం పించనులు రూ 250



అంటు మూడుసార్లు పెంచిందన్నారు. అలాగే గతంలో రైతులకు సంబందించిన పాస్ పుస్తకాలను తమ సొంతము అనే రీతిలో పుస్తకాలపై జగన్ బొమ్మలు ఉండేవాని ల్యాండ్‌ఫూలింగ్ యాక్టు రద్దు చేసి మీ పుస్తకాలపై ప్రభుత్వం రాజముద్రనే ముంద్రించే విదముగా దానిని రద్దు చేశామన్నారు. ప్రజా సమస్యలపై ప్రతి సోమవారము అర్జిల రూపములో వినతులు స్వీకరించి ప్రదాన్యత క్రమంలో నిర్ణత కాల వ్యదిలో పరిస్కరించేందుకు చర్యలు తీసుసుకుంటున్నామన్నారు. గుల్లదుర్తి గ్రామంలో వ్యవసాయ బోర్లకు విద్యుత్ అంతరాయం లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అదికారులను అదేశించారు. కలెక్టరు రాజకుమారి మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వ దిశ నిర్దేశంలో ఎన్నో అబివృద్ది సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నామన్నారు. ప్రజా వేదిక కార్యక్రమంలో ప్రజలు మంత్రికి వివరించిన సమస్యలను పరిస్కారించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో యంపిడిఓ సయ్యద్‌న్నీసా, ఈఓపిర్డి రాదికారెడ్డి, తహశీలుదారు ప్రవీణ్‌కుమారరెడ్డి మిగతా శాఖల అదికారులు పాల్గొన్నారు.

## బిల్లులు కావాలంటే మీడియేటర్‌ను కలవాల్సిందేనా..!

- లబ్దిదారునికి సమాచారం ఇవ్వని హౌసింగ్ అధికారులు
- బిల్లుల కోసం డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఆరోపణ..

**ఆదోని, సెప్టెంబరు 20,ప్రభాతవార్త** ప్రతి పేదవాడికి సొంత ఇల్లు నిర్మించుకోవాలనే కల ఉంటుంది. ప్రతి పేదవాడికి సొంతిల్లు నిర్మించాలనే ఉద్దేశ్యంతో 2014నుండి 2019 వరకు తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కొత్త ఇళ్ల నిర్మాణం కోసం కొత్త ఇళ్లను మంజూరు చేయడం జరిగింది. అయితే కొందరు అనతి కాలంలో ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకోలేదు. ఆ తర్వాత 2019లో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత ప్రభుత్వంలో మంజూరైన ఇళ్లకు బిల్లులు మంజూరు చేయకుండ ఆపేసింది. వైసిపి ప్రభుత్వంలోని ఇళ్లకు మాత్రమే బిల్లులు మంజూరు చేసింది. దీంతో అప్పటి టిడిపి ప్రభుత్వంలో మంజూరైన ఇళ్లకు బిల్లులు రాకపోవడంతో కొందరు లబ్దిదారులు ఇళ్ల నిర్మాణం ఆపేసుకున్నారు. అయితే ప్రస్తుతం టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో గతంలో పెండింగ్‌లో ఉన్న ఇళ్ల బిల్లులను మంజూరు చేసేందుకు ఆదేశాలు జారీ చేసింది. అధికారులు ఆ ఇళ్లను పరిశీలించి ఏ దశలో ఉన్నాయో పరిశీలించి వాటికి బిల్లులు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించింది. అయితే ఇంటి బిల్లులు మంజూరు చేయిస్తామని కూటమి లో కొందరు నాయకులు జిరాక్సులు తీసుకుని డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆదోని నియోజకవర్గంలో 2297 ఇళ్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. పట్టణంలో 100, రూరల్ పరిధిలో 2197 ఇళ్లకు బిల్లులు పెండింగ్‌లో ఉన్నట్లు సమాచారం. అయితే అదికారులు ఆ ఇళ్లను ఏ దశలో ఉన్నాయో పరిశీలించేందుకు వెళ్లేటప్పుడు లబ్దిదారులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండ వెళ్లడం వలన పలు అనుమానాలకు దారి తీస్తుంది. దీన్నిబట్టి చూస్తుంటే మీడియేటర్‌ను సంప్రదిస్తేనే తప్ప బిల్లులు మంజూరు అవుతాయేమోనని కొందరు లబ్దిదారులు మీడియేటర్‌ను సంప్రదించి ముడుపులు ఇచ్చుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని కొందరు లబ్దిదారులు ఆరోపిస్తున్నారు. అధికారులు కూడా లబ్దిదారుల ఇళ్లను పరిశీలించే సమయంలో ఇళ్ల లబ్దిదారులకు సమాచారం ఇస్తే బాగుంటుందని లబ్దిదారులు కోరుతున్నారు.

## ఉన్నత చదువులు చదివి జీవితంలో స్థిరపడాలి

**కోడుమూరు,సెప్టెంబర్ 20 ప్రభాతవార్త ః** ఉన్నత చదువులు చదివే విద్యార్థులంతా జీవితంలో స్థిరపడాలని, అప్పుడే తల్లిదండ్రుల ఆశయం నెరవేర్చేవారతారని కోడుమూరు ఎస్సై ఎ.పి శ్రీనివాసులు ఉద్భోదించారు. శుక్రవారం స్థానిక వివేకానంద డిగ్రీ కళాశాలల్లో జరిగిన స్వాగతోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎస్సై మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి విద్యార్థి దశ ఎంతో మహోన్నతమైందన్నారు. చదువుల్లో రాణిస్తేనే భవష్యత్‌లో మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోధిస్తారని ఆశాబావం వ్యక్తం చేశారు. ఈ దశ నుంచే విద్యార్థి భవిష్యత్ ఆధారపడిందని, ఈ దశను నాశనం చేసుకోరాదని సూచించారు. ఎవరికీ వారు వారి పనులు చేసుకుంటూ జీవితంలో ముందుడగు వేస్తే వారిలో దేశ భక్తి అలవర్చుకుంటారన్నారు. అనంతరం కళాశాలల్లో నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఆయన ప్రొత్సాహక బహుమతులను అందేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ గోట్ల శేఖర్,ప్రిన్సిపాల్ పి.విజయకుమార్,సినియర్ అధ్యాపక బృందం ఎం.వీరేష్,బాలస్వామి, ఆంజినేయులు,నాగరాజు,భాస్కరరావు,శేఖర్,ఉన్నికుమార్,వెంకటేష్,సురేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కళాశాలల్లో విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అబ్బురపర్చారు.

## గల్లంతైన యువకుడి మృతదేహం లభ్యం

**హాలహర్వి, సెప్టెంబర్20, ప్రభాతవార్త;** మండలంలోని బాపురం ఎల్ఎల్సీ కాలువలో గురువారం సోమశేఖర్‌గౌడ్ అనే యువకుడు గల్లంతు అయిన విషయం తెలిసిందే. శుక్రవారం మధ్యాహ్నం సోమశేఖర్‌గౌడ్ మృతదేహం కాలువలో లభ్యమయ్యింది. కాలువలో ఉన్న వినాయక విగ్రహాలను ట్రాక్టర్ ద్వారా తొలగించారు. వినాయక విగ్రహాల నడుమ ఇరుక్కొని ఉన్న సోమశేఖర్‌గౌడ్ మృతదేహాన్ని బయటకు తీశారు. కుటుంబ సభ్యులు సోమశేఖర్‌గౌడ్ మృతదేహాన్ని ఇంటికి తరలించి, అంత్యక్రియలు చేపట్టారు.

## పేదల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి

**- బూజునూరులో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం**

**గడివేముల, సెప్టెంబర్20, ప్రభాతవార్త;** టీడీపీ కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పరిపాలన పూర్తి చేసుకోవడంతో ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని ఈనెల 20వ తేదీ నుంచి 26వ తేదీ వరకు చేపడుతున్నట్లు యువ నాయకులు పంట దిలీప్‌కుమార్‌రెడ్డి, పంట చిన్న మునిశేషిరెడ్డి, పంట వెంకటరామిరెడ్డి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని బూజనూరు గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రభుత్వం వంద రోజుల పరిపాలనలో చేపట్టిన సంక్షేమ పథకాలపై కర పత్రాలను ప్రజలకు అందించి వివరించారు. అవ్వాతాతలకు పింఛన్ పెంపు రూ.4 వేలు, దివ్యాంగులకు రూ.6 వేలు ఇవ్వడం జరిగిందన్నారు. లక్షలాది మంది ప్రజల ఆకలి తీరుస్తున్న అన్నా క్యాంటీన్‌లను ఏర్పాటు చేసిందన్నారు. నిరుద్యోగ యువత కోసం మెగా డీయస్సీ పై సంతకం చేసి టెట్ నోటిఫికేషన్ జారీ చేశారన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారన్నారు. ప్రజల ఆస్తుల భద్రతకు భరోసా కల్పించడం జరిగిందన్నారు. ప్రజలకు చేరువలోనే ప్రభుత్వం ఉందని, ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ఎమ్మెల్యే కృషి చేస్తారన్నారు. ప్రజలకు సమస్యలు ఉంటే నేరుగా తమదృష్టికి తీసుకురావాలని, సమస్యలను ఎమ్మెల్యేకు తెలియజేసి పరిష్కారమయ్యేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోర నాగేషులు, జంగిటి మల్లికార్జున, సచివాలయ సిబ్బంది, వెల్ఫేర్ అసిస్టెంట్ బాష, డిజిటల్ అసిస్టెంట్ లీలావతి, సర్వేయర్ ప్రమోద్, ఏఎన్ఎంలు శాంతకుమారి, ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ అబ్దుల్ కలామ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చింతలాయిపల్లెలో సొంత నిధులతో రోడ్డు వెడల్పు

**కొలిమిగుండ్ల, సెప్టెంబర్20, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని చింతలాయిపల్లె గ్రామంలో శుక్రవారం రోడ్డు వెడల్పు కార్యక్రమం చేపట్టారు. వివరాల్లోకి వెళితే చింతలాయిపల్లె గ్రామం నుండి కొలిమిగుండ్ల మోడల్ స్కూల్‌కు వెల్లుటకు గ్రామంలో రోడ్డు వెడల్పు లేకపోవడం వల్ల బస్సు డ్రైవర్ చాలా ఇబ్బందిపడుతున్నారన్న ఉద్దేశ్యంతో మరియు గ్రామంలోని విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని గ్రామ టీడీపీ నాయకుడు అంబటి జయలక్ష్మిరెడ్డి తన సొంత నిధులతో రోడ్డు వెడల్పు చేసే కార్యక్రమం చేపట్టినట్లు ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

## మొక్కలు నాటండి పర్యావరణంను కాపాడండి

**- మున్సిపల్ చైర్మన్**



**ఆత్మకూరు,సెప్టెంబర్20,ప్రభాతవార్త:** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ప్రతి ఒక్కరు మొక్కలు నాటిపర్యావరణంను కాపాడుకునే విదంగా ముందుకు రావాలని పట్టణ ప్రజలకు ఆత్మకూరు పురపాలక సంఘం చైర్మన్ డాక్టర్ మారుఫ్ ఆసియా పిలుపు నిచ్చారు. శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంను ప్రారంభించారు. ముందుగా మొక్కలు నాటి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, కళశాలలతో పాటు ఇండ్ల పరిసరాలను రోడ్లను రహదారులను పరిశుభ్రంగా ఉంచుకోని ఇళ్ల దగ్గర పండ్ల మొక్కలు వేసుకునే విదంగా పట్టణ ప్రజలు అవగాహన కల్పించుకోవాలని అన్నారు. ప్రజల ఆరోగ్య జాగ్రత్తలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నాయని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్వచ్ఛత హీ కార్యక్రమంను పురపాలక సంఘంలో ప్రతి రోజు కొనసాగించే విదంగా మున్సిపల్ అధికారులు వివిధశాఖల అధికారులతో కలసి అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రమేష్‌బాబు, ఎన్విర్మెంట్ ఏఈ ఓబులేసు, పట్టణ ప్రణాళిక అధికారి రామకృష్ణ, మున్సిపల్ రెవెన్యూ విభాగం ఆర్ఐ బ్రహ్మం, బాస్కర్‌రావు, మేస్త్రి బాస్కర్, శానిటేసన్ ఇన్‌స్పెక్టర్ జీవన్‌కుమార్, ఇంజనీరింగ్ విభాగం ఏఈ సాహిద్‌బాష, వాటర్‌మెన్ ప్రసాద్, మస్తానయ్య, మోహిద్దిన్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ చింతాలముని నల్లారెడ్డిస్వాముల వారి దశమి ఉత్సవాలు

**-గోనెగండ్లలో ఎద్దుల బండ బల ప్రదర్శన పోటీలు నిర్వహిస్తున్న- ట్రాక్టర్ యూనియన్**

**గోనెగండ్ల సెప్టెంబరు 20 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన గోనెగండ్లలోని శ్రీశ్రీ చింతలముని నల్లారెడ్డి స్వాముల దశమి ఉత్సవాల సందర్భంగా గోనెగండ్ల ట్రాక్టర్ యూనియన్ ఆధ్వర్యంలో ఎద్దుల బండ బల ప్రదర్శన పోటీలు నిర్వహిస్తున్నట్లు ట్రాక్టర్ యూనియన్ నాయకులు తెలిపారు.ఈ పోటీలను ప్రారంభించేందుకు ముఖ్యఅతిథిగా ఎమ్మిగనూరు నియోజకవర్గ శాసనసభ్యులు డా.బీవీ జయనాగేశ్వరరెడ్డి హాజరుకానున్నారని వారు తెలిపారు.ఈ సందర్భంగా ట్రాక్టర్ యూనియన్ వారు మాట్లాడుతూ సెప్టెంబరు 23వతేది,24వ తేదిలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఒంగోలు జాతి రాష్ట్రస్థాయి ఎద్దుల బండ బల ప్రదర్శన పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.23 వతేది సోమవారం ఉదయం 80గంటల నుండి 24 వతేది మంగళవారం సాయంత్రం వారకు నిర్వహిచదుతున్నట్లు వారు తెలిపారు.ఈ ప్రదర్శనలో విజేతలకు న్యూ క్యాటగిరి ఎద్దుల బహుమతులు మొదటి బహుమతి రూ.50వేలు,రెండవ బహుమతి రూ.40వేలు,మూడవ బహుమతి రూ.30వేలు,నాల్గవ బహుమతి రూ.20వేలు,ఐదవ బహుమతి రూ.10వేలు,ఆరవ బహుమతి రూ.5వేలు అందజేస్తున్నట్లు వారు తెలిపారు.అలాగే ఆరుపళ్ల సైజ్ ఎద్దుల బహుమతులు మొదటి బహుమతి రూ.40వేలు,రెండవ బహుమతి రూ.30వేలు,మేడవ బహుమతి రూ.20వేలు,నాల్గవ బహుమతి రూ.10 వేలు,ఐదవ బహుమతి రూ.5వేలు,ఆరవ బహుమతి రూ.3వేలు అందజేస్తున్నట్లు నిర్వహకులు తెలిపారు.ఈ పోటీలకు న్యూ క్యాటగిరి ఎద్దులకు ఎంట్రీ ఫీజు రూ.700,ఆరుపళ్ళ సైజ్ ఎద్దులకు ఎం ట్రీ ఫీజ్ రూ.600 ఇచ్చి వారి పేరు నమోదు చేసుకోవాలని అన్నారు.ఒక జత ఎద్దుల ప్రదర్శనకు వచ్చిన 10 మందికి ఉచిత భోజన వసతి కలదు.పూర్తి వివరములకు గాజుల కుమారస్వామి వారి ఫోన్ నెంబర్ 8247489945,9949151807, సంప్రదించగలరు అన్నారు.యాంకర్లు వేమారెడ్డి,శ్రీను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

## 23లోపు ఈకేవైసీ చేయించుకోవాలి ; ఏఓ

**కౌతాళం, సెప్టెంబర్20, ప్రభాతవార్త;** ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి పంటల నమోదు పూర్తి చేసుకున్న రైతులకు ఈ కేవైసీ చేయించుకునేందుకు ఈనెల 23వ తేదీ వరకు గడువు ఉందని మండల వ్యవసాయ అధికారి (ఏఓ) శేషాద్రి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక రైతు సేవా కార్యాలయంలో ఈకేవైసీ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటల నమోదు చేయించుకున్న రైతులు తప్పనిసరిగా రైతు సేవా కేంద్రాల వద్దకు వెళ్లి ఈకేవైసీ చేయించుకోవాలన్నారు. ఈకేవైసీ చేయించుకోవడం ద్వారా పంటల నమోదు పూర్తి అవుతుందన్నారు. దీని వల్ల పంటలు నష్టపోతే రైతులకు ప్రభుత్వం పంట నష్టపరిహారం విడుదల చేసినప్పుడు అర్హులవుతారని, అలాగే పంటలు బాగా పండితే ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈయన వెంట వ్యవసాయ సిబ్బంది ఉన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న ఇద్దరికి జరిమానా

**బనగానపల్లె, సెప్టెంబర్20, ప్రభాతవార్త:** మద్యం సేవించి వాహనాలు నడుతున్న ఇద్దరికి జడ్జి జరిమానా విధించినట్లు సీఐ కృష్ణయ్య యాదవ్ శుక్రవారం తెలిపారు. సీఐ తెలిపిన వివరాల మేరకు సాయిబాబా గుడి వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా మండలంలోని మీరాపురం గ్రామానికి చెందిన చల్లా వడ్డే సాయికుమార్ మరియు సాహెబ్ గారి హుస్సేన్ వలిలు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా వారిని బనగానపల్లె జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో హాజరుపరచగా కోవెలకుంట్ల మేజిస్ట్రేట్ షేక్ అబ్దుల్ రహిమాన్ సాయి కుమార్‌కు రూ.10వేలు, సాహెబ్ గారి హుస్సేన్ వలికి రూ.5వేలు జరిమానా విధించినట్లు సీఐ కృష్ణయ్య యాదవ్ తెలిపారు.

## ఎలక్షన్ డ్యూటీ సర్టిఫికెట్లు మంజూరు చేయాలి - యూటీఎఫ్

**బనగానపల్లె, సెప్టెంబర్20, ప్రభాతవార్త:** బనగానపల్లె అసెంబ్లీ నియోజకవర్గంలో ఎన్నికల విధులు నిర్వహించిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు డ్యూటీ సర్టిఫికెట్లు మంజూరు చేయాలని యూటీఎఫ్ నంద్యాల జిల్లా సహ అధ్యక్షులు కె.సత్యప్రకాష్, బనగానపల్లె మండల అధ్యక్షులు ఎన్.ప్రతాప్‌లు కోరారు. ఈ మేరకు బనగానపల్లె అసెంబ్లీ నియోజకవర్గ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి నారాయణరెడ్డికి వారు శుక్రవారం వినపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి సెలవుల్లో సాధారణ ఎన్నికల్లో 6,7 తేదీల్లో శిక్షణ కార్యక్రమాలు మరియు 12,13 తేదీల్లో పోలింగ్ కేంద్రాల నిర్వహణ విధులు, 14వ తేదీన ఆన్ డ్యూటీగా పరిగణించారని అందువల్ల ఎన్నికల నిర్వహణ విధులు నిర్వహించిన వారికి డ్యూటీ సర్టిఫికెట్ మంజూరు చేయాలని వారు కోరారు.

## రసాయనిక మందు సేవించి వ్యక్తి ఆత్మహత్య

**నందవరం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్తః** మండల కేంద్రమైన నందవరంలో కుమ్మరి కాలనీకి చెందిన కుమ్మరి చంద్ర (54) రసాయనిక మందు మద్యంలో కలుపుకొని సేవించి ఆత్మహత్యకు రెండు రోజుల క్రితం పాల్పడ్డారు. భార్య కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు తన భర్త అనునిత్యం మద్యం తాగేవాడన్నారు. మంగళవారం సాయంత్రం పొలం పనుల నిమిత్తం వెళ్లి ఇంటికి వచ్చి చూడగా తమ భర్త మద్యంలో రసాయనిక పొడరును కలుపుకొని సేవించాడని గుర్తించి ఎమ్మిగనూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రభుత్వ వైద్యాధికారులు మెరుగైన వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వాసుపత్రిలో చేర్చారు. వైద్య పర్యవేక్షణలో చికిత్స పొందుతూ శుక్రవారం మధ్యాహ్నం ఒంటిగంటకు మరణించారు. అతనికి ఇద్దరు కొడుకులు, కూతురు ఉన్నారు. భార్య కుమ్మరి సువర్ణ తెలిపిన సమాచారం మేరకు ఎఫ్ఐఆర్ నం.(134/2024)పై నమోదు చేశామని ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు.

## ప్రపంచ అల్జీమర్స్‌దినోత్సవం

**- డా.చల్లపల్లె బాబురావు న్యూరాలజిస్ట్ కిమ్స్ హాస్పిటల్**



**కర్నూలు హాస్పిటల్, సెప్టెంబర్ 20, ప్రభాతవార్తః** అల్జీమర్స్ వ్యాధి అనేది ఒక మతిమరుపు వ్యాధి. ఈవ్యాధితో ప్రపంచ వ్యాప్తంగా సుమారు 60 మిలియన్ల మంది బాధపడుతున్నారు. అల్జీమర్స్ యొక్క మొదటి కేసు 1901లో జర్మన్ వైద్యులు అలోయిస్ అల్జీమర్ గుర్తించి దానికి అల్జీమర్ వ్యాధి అని పేరు పెట్టారు. ప్రతి సంవత్సరం సెప్టెంబరు 21న అల్జీమర్స్ వ్యాధి గురించి అవగాహన పెంచడానికి ప్రపంచ అల్జీమర్స్ దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈసంవత్సరం (2024) అంతర్జాతీయ అల్జీమర్స్ సొసైటి నౌ డెమెంటియా నౌ ఆలుడసీమెర్స్ అనే ఉద్దేశ్యంతో పనిచేస్తుంది. మతిమరుపు జబ్బులలో అల్జీమర్స్ అనే వ్యాధి చాల ముఖ్యమైనది. 65 సంవత్సరాల వయసు దాటిన ప్రతి 9 మందిలో ఒకరు ఈ వ్యాధికి గురయ్యే అవకాశం ఉంది. ఇది కేవలం వృద్దులకు మాత్రమే పరిమితమైన వ్యాధి కాదు. పలు సందర్భాలలో 40-50 సంవత్సరాల వయసు వారికి కూడ అల్జీమర్స్ వ్యాధి కనిపిస్తుంది. అల్జీమర్స్ వ్యాధికి కారణాలుః మెదడులోని నాడి కణాలలో అమిలాయిడ్ బీటా పెప్టైడ్స్(న్యూరోటాక్సిన్ మాలిక్యూల్స్) చేరడం వల్ల నాడి కణాలు నశించి వ్యాధి లక్షణాలు ప్రారంభం అవుతాయి. బీపీ పెరడం, డయాబెటిస్ ఉండడం, ఎక్కువ చెడు కొలెస్ట్రాల్ రక్తంలో ఉండటం, తలకు గాయాలు అవడం, గుండె సమస్యలు, ఉబకాయం, బ్రెయిన్ స్ట్రోక్ వంటి జబ్బులు ముందుగానే రావడం ఈజబ్బుకు కారణం అవ్వోచ్చు. జన్యు పరమైన కారణాలు కూడ ఈజబ్బుకు కారణమవుతాయి. కొన్ని రకాల మందులు ముఖ్యంగా నిద్రమా త్రలు, జలుబుకు వాడే మందులు, యాంటి కొలెనార్డిక్ మందులు ఎక్కువగా వాడడం మతిమరపుకు దారితీస్తుంది. స్మోకింగ్ చేయడం, అల్కాహాల్ సేవించడం కూడ ఈ జబ్బుకు కారణం అవ్వోచ్చు.

**వ్యాధి లక్షణాలుః** వయసుపైబడిన దశలో జ్ఞాపకశక్తి కొంత మందగించడం సహజమే కాని అవి రోజువారి జీవితాన్ని ప్రభావితం చేయలేవు. అల్జీమర్స్ లక్షణాలు రోజువారి జీవితాన్ని గందరగోళానికి గురిచేస్తాయి.

**చికిత్సలుః** అల్జీమర్స్ జబ్బుకు పూర్తిగా నయం చేసే వైద్యం లేదు. వ్యాధిని ప్రారంభ దశలో గుర్తించడం మందులు, కటుంబ సభ్యుల సహకారం వల్ల అల్జీమర్స్ వ్యాది లక్షణాలు పెరగకుండా చుసుకోవచ్చు.

**నివారణ:** అల్జీమర్స్‌ను నివారించడానికి నిరూపితమైన మార్గం లేదు. అయితే కొన్ని చర్యల సహాయంగా ఉండవచ్చును. ధూమపానం, అల్కాహాలు తీసుకోవడం వంటి వ్యసనాలకు దూరంగా ఉండడం. బీపీ, షుగర్, గుండె జబ్బులకు దూరంగా ఉండడం, ఒబెసిటి రాకుండా చూసుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, యోగా, ధ్యానం వంటి పద్దతులను అనుసరించడం మంచిది. పండ్లు, మరియు కూరగాయాలు అధికంగా ఉండే సమతూల్య ఆహారం తీసుకోవడం, సామాజిక కార్యకలాపాలలో నిరంతరం పాల్గొనడం వల్ల నాడీ కణాల మధ్య సంబంధాలు బలపడి మెదడు చురుగ్గా పనిచేస్తుంది.

## పచ్చదనంతో పర్యావరణానికి మేలు జరుగుతుంది - తెదేపా

**- పుల్లగుమ్మిలో మొక్కలు నాటే కార్యక్రమం...**



**వెల్దుర్తి,సెప్టెంబర్20,ప్రభాతవార్త :** పచ్చదనంతో పర్యావరణానికి మేలు జరుగుతుందని మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్,మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్‌లు అన్నారు.మండల కేంద్రమైన వెల్దుర్తిలోని సిఐ కార్యాలయంలో వారు తెదేపా నాయకులు,ఎంఎన్ఆర్ఇజియస్ అధికారులతో కలిసి మొక్కలు నాటి నీరుపోశారు.స్వచ్ఛతయే సేవ కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా యువనాయకులు బొమ్మన రమాకాంత్‌రెడ్డి,నాయకులు చిన్నగోపాల్‌గౌడ్, ముల్లబషీర్,హరి, రంగస్వామి, హమీద్,రాఘవేంద్రగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**-పుల్లగుమ్మిలో మొక్కలు నాటే కార్యక్రమంః**

మండల పరిధిలోని పుల్లగుమ్మి గ్రామంలో శుక్రవారం స్వచ్ఛతయే సేవ కార్యక్రమం గ్రామపంచాయతీ కార్యదర్శి రహమత్‌బాష అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ తెదేపా నాయకులు మురసాని నాగేశ్వరరెడ్డి చేతుల మీదుగా పశువైద్యశాల,రైతుసేవాకేంద్రం ఆవరణలో మొక్కలు నాటి నీరు పోశారు.ఈ సందర్భంగా నాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ పచ్చదం పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తుందన్నారు. ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామనాయకులు మురసాని నాగేశ్వరరెడ్డి,పశువైద్యాధికారిణి డాక్టర్.స్వాతి,నాయకులు వెంకటేశ్వర్లు,పంచాయతీ కార్యదర్శి రహమత్‌బాష,సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ మహమ్మారిని తరిమికొడదాం..

**- ర్డిప్ సంస్థ ప్రాజెక్టు మేనేజర్ మాలిక్**

**ఆదోనిటౌన్, సెప్టెంబర్20, ప్రభాతవార్త;** ఎయిడ్స్ మహమ్మారిని తరిమికొడదామని ఆర్డిప్ సంస్థ ప్రాజెక్టు మేనేజర్ మాలిక్, విశ్వనారాయణ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మల్లికార్జున అన్నారు. ఏఆఆర్‌డీఐపీ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మీకు తెలుసా హెచ్ఐవీ ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం ఆదోని పట్టణంలోని విశ్వనారాయణ జూనియర్ కళాశాలలో చేపట్టారు. మీకు తెలుసా...? హెచ్ఐవీ ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని ఆర్డిప్ సంస్థ వారు చేపట్టారు. ఈ అవగాహన కార్యక్రమంలో ప్రాజెక్ట్ మేనేజర్ మాలిక్ మాట్లాడుతూ హెచ్ఐవీ ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, హెచ్ఐవీ ఎయిడ్స్ రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్నచూపు లేకుండా ఎలా సమాజంలో కలిసి జీవించాలన్న విషయాలను వివరించారు. హెచ్ఐవీ ఎయిడ్స్, క్షయవ్యాధి సంబంధం గురించి సుఖ వ్యాధులు, చికిత్స గురించి కాండం యొక్క ఉపయోగాలను తెలియజేశారు. హెచ్ఐవీ ఎయిడ్స యాక్ట్ 2017 ఏఆర్టీ మందులు, టోల్ ఫ్రీ నంబర్ 1097 గూరించి అందరికీ తెలియజేశారు. ఎయిడ్స్ మహమ్మారి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిప్ స్టాఫ్ యల్లప్ప, యుగేంద్ర దేవి, ఏఎన్ఎం అనిత, ఓఆర్‌డబ్ల్యూబి రంగన్న, బి.వెంకటేష్, ఎం.తులసి, ఓఆర్‌డబ్ల్యూ కవిత తదితరుఉ పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ కోలుకోలేక వ్యక్తి మృతి

**బనగానపల్లె, సెప్టెంబర్20, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలం నందివర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలోని కైప గ్రామంలో ఓ వ్యక్తి అప్పుల బాధతో ఆత్మహత్యకు పాల్పడినట్లు నందివర్గం ఎస్ఐ బి.టి.వెంకట సుబ్బయ్య శుక్రవారం తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు కైప గ్రామానికి చెందిన మొదిన్‌షా హుస్సేన్ బాషా(37) అప్పులు అధికంగా ఉండడంతో వాటిని తీర్చలేనన్న భయంతో గురువారం కల్యాపి పొడర్ తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారన్నారు. ఇది గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందాడన్నారు. మృతుడి భార్య నూరాన్‌బీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## మైపర్‌లో ఫార్మకో విజిలెన్స్ అవగాహన సదస్సు



**కర్నూలు విద్య, సెప్టెంబర్ 20, ప్రభాతవార్తః** కర్నూలు నగరంలోని ఎ క్యాంపు నందు గల మైపర్ ఫార్మసీ కళాశాల యందు శుక్రవారం ఫార్మకో విజిలెన్స్ అవేర్‌నెస్ ప్రొగ్రామ్ జరిగింది. ఈకార్యక్రమంలో కర్నూలు మెడికల్ కళాశాల ప్రొఫెసర్ అండ్ హెచ్ఓడి, డిపార్టుమెంట్ అఫ్ ఫార్మకాలజి డా.పి రాజేష్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు ఫార్మకో విజిలెన్స్‌పై అవగాహన కల్పించారు. చాల ఉపాధి అవకాశాలు ఉన్నాయని అలాగే ఎడిఆర్‌పై వాటిని ఎలా ఫైలింగ్ చేయాలి, వీటికి ఎలాంటి ఉపాధి అవకాశాలు ఉన్నాయని తెలిపారు. వీరితో డా.జి భానుప్రకాష్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డిపార్టుమెంట్ అఫ్ ఫార్మకాలజి వారు, డి సతీష్ కుమార్ ఫార్మకో విజిలెన్స్ అసోసియేట్ కర్నూలు మెడికల్ కళాశాల వారు కూడ పాల్గొని విద్యార్థులకు ఫార్మకో విజిలెన్స్‌పై అవగాహన కల్పించడం జరిగింది. ఈకార్యక్రమంలో కళాశాల డైరెక్టరు డా.ఆదిమూలపు సతష్ విద్యార్థులకు ఫార్మకో విజిలెన్స్ అనునతి ఒక కేరియర్‌గా ఎంచుకొనుటకు చాల అవకాశాలు ఉన్నాయని దీనిని ట్రైనింగ్ తీసుకొనుట ఎంతో ఉత్తమమని దాని వల్ల ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవచ్చని తెలిపారు. ఈకార్యక్రమంలో కళాశాల ఆకాడమిక్ డైరెక్టరు డా.స్వెల్లా సతీష్ విద్యార్థులకు వివిధ ఔషదాల యొక్క అడ్వార్స్ డ్రగ్స్ రియాక్షన్ గురించి తెలిపారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.జె.రవికుమార్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డా.కాసర్ల సురేష్, ఆకాడమిక్ డీన్ డా.రాజ్‌కుమార్, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల సందేహాలకు డా.పి రాజేష్ హెచ్ఓడి ఫార్మకాలజి డిపార్టుమెంట్ సందేహనివృత్తి చేశారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడుకు సన్మానం

**వెల్దుర్తి,సెప్టెంబర్20,ప్రభాతవార్త**

మండల కేంద్రమైన వెల్దుర్తిలో చాలా సంవత్సరాలుగా నడుస్తున్న కెవిఆర్ ప్రైవేట్ కళాశాలలో లెక్చరర్‌గా పనిచేస్తున్న కె.శ్రీనివాసులును హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం కెవిఆర్ కళాశాలలో వి.యం.హరిసింహానాయుడు,సొసైటీ సభ్యులు,కెవిఆర్ యాజామాన్యంతో కలిసి శాలువ,పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా హరిసింహానాయుడు మాట్లాడుతూ ఇటీవల ఆంధ్రప్రదేశ్ ఎం.ఇడిఎస్ ప్రాస్పరిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయవాడలోని వైవిరావు సిద్దార్థ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ కళాశాలలో ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డును ఆ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్.బావిశెట్టి రమేష్ అందించి శాలువ,మెమెంటో,పూలమాలతో సన్మానించారన్నారు.ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లోనే కాదు ప్రైవేట్ పాఠశాలలు,కళాశాలలో చదువు చెప్పే ఉపాధ్యాయులు సైతం ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డులు అందుకోవడం సంతోషకరమన్నారు.ఈ కార్యక్రమంలో హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ అధ్యక్షులు వి.యం.హరిసింహానాయుడు,సభ్యులు వైద్యం రామానాయుడు, ఖాజాహుస్సేన్, కళాశాల నిర్వాహకులు రాజేష్‌బాబు,ఉమామహేశ్వరి,ప్రినిసపాల్ మధుకుమార్,లెక్చరర్లు దివాన్‌వలి, మద్దయ్య,ఆడిటర్ నరసింహా,హరిక్రిష్ణ,క్రికెటర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇది మంచి ప్రభుత్వ కార్యక్రమం

**బండిఆత్మకూరు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్తః** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు పూర్తి అయిన సందర్భంగా శుక్రవారం బండిఆత్మకూరు మండలంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మండలంలోని పార్నపల్లె, ఎర్రగుంట్ల గ్రామాల్లో 100 రోజుల్లో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల గురించి అధికారులు, కూటమి నేతలు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తు ఇది మంచి ప్రభుత్వం కరపత్రాలను పంపిణి చేశారు. 100 రోజుల్లోనే సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదని కూటమి నాయకులు అన్నారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్పెషల్ ఆఫీసర్ అబ్దుల్ రహిమాన్ పాల్గొన్నారు. అనంతరం పార్నపల్లె గ్రామంలో స్వచ్ఛతా పరిశుభ్రత పాటించేలా స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో భాగంగా గ్రామంలో తడిచెత్త పొడి చెత్త వేరుచేయడానికి గ్రామంలో ఇంటింటికి తిరిగి చెత్తబుట్టలను ఎంపీడీఓ వాసుదేగుప్తా, స్పెషల్ ఆఫీసర్ అబ్దుల్ రహిమాన్ అందజేశారు. ఈకార్యక్రమంలో ఈఓఆర్డీ నటరాజ్, టిడిపి నాయకులు మురళీధర్‌రెడ్డి, రాఘవరెడ్డి, సర్పంచ్ షబ్బీర్ అహమ్మద్, కాలురి స్వేతా కుమారి, ప్రసాద్, పంచాయితీ సెక్రెటరీ వెంకటరాముడు, సర్వేయర్ రహిమాన్, టిడిపి నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో ప్రజలకు సుపరిపాలన

**కొలిమిగుండ్ల, సెప్టెంబర్20, ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని, ప్రజలకు సుపరిపాలన దిశగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని కొలిమిగుండ్ల మండల టీడీపీ ప్రచార కార్యదర్శి శివరామిరెడ్డి తెలిపారు. శుక్రవారం కొలిమిగుండ్ల మండల పరిధిలోని బెలుంశింగవరం, ఉమ్మాయిపల్లెతండా, పెద్దవెంతుర్ల గ్రామాల్లో ఇది మంచి ప్రభుత్వ కార్యక్రమాన్ని సీఎం చంద్రబాబు నాయుడు మరియు రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. అలాగే మండలంలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం నుండి ఆరు రోజులపాటు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండల టీడీపీ ప్రచార కార్యదర్శి శివరామిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమాల్లో గ్రామాల టీడీపీ నాయకులు మరియు మండలస్థాయి అధికారుల సమన్వయంతో నిర్వహిస్తున్నామని శివరామిరెడ్డి తెలిపారు.

## ప్రభుత్వ వైద్యకళాశాలలు ప్రైవేటీకరణ చేసే ఆలోచనలు వెనక్కి తీసుకోవాలి

**కర్నూలు విద్య, సెప్టెంబర్ 20, ప్రభాతవార్తః** రాష్ట్ర వ్యాప్తంగా మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ చేసే ఆలోచనలు వెనక్కు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సుందరయ్య సర్కిల్‌లో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రంగప్ప అధ్యక్షతన నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నాగేష్‌లు మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో వున్న కొత్తగా నిర్మిస్తున్న మెడికల్ కళాశాల సీట్లను మేం నిర్వహించలేమనేసి ఎన్ఎంసికి లేఖ రాయడం ద్వారా రాష్ట్రంలో ఉన్న పేద మరియు మధ్యతరగతి విద్యార్థులు ఎంబిబిఎస్ చదువులకు దూరం అవుతారని పేర్కొన్నారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు సంబంధించి 107, 108 జిఓలను రద్దుచేయాలని, రాష్ట్రానికి రావాల్సిన 700 మెడికల్ సీట్లను రాష్ట్రం ప్రభుత్వం వెంటనే ఎన్ఎంసికి లేఖరాసి రాబట్టుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అందరికి వైద్య విద్య అందుబాటులో ఉండేవిధంగా చర్యలు చేపట్టాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి సాయి, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర, ఎస్ఎఫ్ఐ నాయకులు ఆర్యన్, ఖాజ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

**కొత్తపల్లి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్తః** విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఎంపీడీఓ మేరి, కొత్తపల్లి ఎస్ఐ కేశవ అన్నారు. వారు శుక్రవారం మండల కేంద్రంలోని జడ్పీ పాఠశాలలో జరిగే మండలస్థాయి క్రీడా పోటీలను ప్రారంభించారు. క్రీడల్లో ప్రతిభ చూపితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. విద్యార్థులు రాష్ట్రస్థాయి, జాతీయస్థాయికి ప్రతిభ కనబరిచి ఎంపిక కావాలని కోరారు. విద్యార్థులు శారీరకంగా, మానసికంగా ఉల్లాసంగా ఉండాలని ప్రతిరోజు చదువుతో పాటు ఆటలు ఆడాలన్నారు. మండలం నుంచి సుమారు 150 మంది విద్యార్థిని విద్యార్థులు ఈ ఆట నందు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో కొత్తపల్లి గ్రామ సర్పంచ్ లక్ష్మీదేవి, కమిటీ చైర్మన్ శివకుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఎస్‌జిఎఫ్ కో-ఆర్డినేటర్ మురళీనాయక్, వ్యాయామ ఉపాధ్యాయులు చంద్రశేఖర్, సుంకన్న, స్వప్నశ్రీ, అరేనా బేగం తదితర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## బండలాగుడు పందెం పోటీలో మొదటి విజేత చౌటుపల్లి

**క్రిష్ణగిరి,సెప్టెంబర్20,ప్రభాతవార్త**

మండల పరిదిలోని పుట్లూరు గ్రామంలో మాత మారెమ్మ తల్లి తిరునాల ఉత్సవాలను పుర స్కరించుకొని నిర్వహించిన బండలాగుడు పందెం పోటీలో కడప జిల్లా ప్రొద్దుటూరు మండ లం చౌటుపల్లి గ్రామానికి చెందిన మార్తల చంద్రాఓబుల్‌రెడ్డి ఎద్దులు 3007మీటర్లు లాగి మొదటిస్థానంలో నిలిచాయి.అలాగే రెండవ స్థానంలో కడప జిల్లా చౌటుపల్లి మార్తల చంద్రా ఓబుల్‌రెడ్డి నిలిచాయి.మూడవస్థానంలో ప్యాపిలి మండలం పి.ఆర్‌పల్లె గ్రామానికి నాగయ్య నిలిచాయి.నాలుగవ స్థానంలో కడప జిల్లా మైదుకూరు టౌన్‌కు చెందిన కుర్ర వెంకటేశు ఎద్దులు నిలిచాయి.ఐదవస్థానంలో అనంతపురం రూరల్‌కు నారాయణ గ్రామానికి చెందిన షే కు మహబూబ్‌భాషా ఎద్దులు నిలిచాయి.వీరికి గ్రామపెద్దలు కమిటీ,ఉత్సవ కమిటీ సభ్యులు కలిసి గెలిచిన ఎద్దులు యజమానులకు 70వేలు,60వేలు, 50వేలు,40వేలు,30వేల రూపాయలను అందజేశారు.ఈ ఉత్సవాలను చుట్టుగ్రామాల రైతులు పాల్గొని తిలకించారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలకు ఉత్సవ కమిటీ సభ్యులు దాతల సహకారంతో అన్నదానం చేశారు.

## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

**కొత్తపల్లి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్తః** పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యమని ప్రతిఒక్కరు పౌష్టికాహారం తీసుకోవాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నాగేశ్వరమ్మ అన్నారు. ఆమె శుక్రవారం మండలంలోని ముసలిమడుగు గ్రామంలో జడ్పీస్కూల్ నందు పోషణ మహా వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రక్తహీనత దరిచేరకుండా ఉండాలంటే చిరుధాన్యాలు, ఆకు కూరలు, కూరగాయాలు, సీజన్‌లో దొరికే పండ్లు తీసుకోవడం వల్ల రక్తహీనతను జయించవచ్చన్నారు. అనంతరం గర్భవతులు, బాలింతలకు రక్తహీనత మరియు యోగాపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుధాకర్, అంగన్‌వాడీ టీచర్లు నాగమణి, సునీత, వెంకటలక్ష్మి, సిహెచ్ఓ రాజేష్, ఏఎన్ఎం సోమమ్మ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 25న ఉచిత రక్త నాళాల వైద్య పరీక్షా శిబిరం

**ఆదోనిలీగల్, సెప్టెంబర్20, ప్రభాతవార్త;** ఈనెల 25వ తేదీన ఆదోని పట్టణంలోని పూల బజార్ వాసవీ కళ్యాణ మండపంలో ఉచిత రక్తనాళాల వైద్య పరీక్షా శిబిరం నిర్వహిస్తున్నట్లు అవోపా పట్టణాధ్యక్షులు, భారత సేవారత్న అవార్డు గ్రహీత వంకదారు శ్రీనాథ్‌గుప్త తెలిపారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక వైట్ హౌస్‌లో అందుకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదోని ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (అవోపా), వామ్ వారి ఆధ్వర్యంలో వాస్కులర్ ఆస్పత్రి మరియు ప్రముఖ ఎన్ఆర్ఐ కాకుబాళ్ నగేష్ వారి సహకారంతో ఉచిత రక్తనాళాల పరీక్షా శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో ఎన్నో రకాల రక్త కణాల లక్షణాలకు సంబంధించిన వ్యాధులకు, నొప్పి రావడం, నయంకాని పుండ్లు, సిరి పుండ్లు, కాళ్లల్లో రక్త సరఫరా లేకపోవడం, బోదకాలు, ఉబ్బిన రక్త నాళాలు కనపడడంలాంటి ఎన్నో వ్యాధులకు ఉచితంగా చికిత్సలు అందించనున్నట్లు చెప్పారు. ఉచిత వాస్కులర్ కన్సల్టేషన్ అవసరమైన ప్రతిఒక్కరికీ రూ.4500 విలువైన వైద్య పరీక్షలు ఉచితంగా జరిపి వారి సమస్యలకు పరిష్కార మార్గాలు చూపుతారన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆదోని పట్టణ అవోపా, వామ్ కార్యదర్శులు డైమండ్ రఘు, కోశాధికారి యాతగిరి వెంకటేశ్వర్లు, సభ్యులు వెంకటేష్‌బాబు, అంజి, విజయ్, రత్నయ్య, మహిళా విభాగ్ అధ్యక్ష కార్యదర్శులు వంకదారు మమత, గీత తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వశాఖలో ఎస్టీ ఎరుకలి ధృవీకరణ పత్రాలతో నకిలీ ఉద్యోగులపై చర్యలు తీసుకోండి

**: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎరుకలి అసోసియేషన్ నాయకులు గాడ హరినాద్**

**ఆత్మకూరు,సెప్టెంబర్20,ప్రభాతవార్త:**

రాష్ట్రంలో ఎస్టీ ఎరుకలి ధృవీకరణ పత్రాలతో ప్రభుత్వశాఖలో ఉద్యోగులుగా కొలువు దీరిన వారిపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎరుకలి అసోసియేషన్ నాయకులు గాడ హరినాద్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని ఏకలవ్యనగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వివిద ప్రభుత్వశాఖలో ఎస్టీ ఎరుకలి జాతిని మోసం చేసి ఉద్యోగాలు పొందుతున్న వారిపై ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. పేదరికంలో నలుగుతూ ఉన్నత చదువులు చదివి ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదరుచూస్తున్న ఎరకలి జాతిలో ఎంతో మంది నిరుద్యోగ యువకులు రోడ్డుపాలు అవుతున్నారని వివరించారు. ఉమ్మడి కర్నూలు నంద్యాల జిల్లాల పరిధిలో రెవెన్యూశాఖ అధికారులతో కుమ్మక్కై ఎస్టీ ఎరుకలి తప్పుడు కుల ధృవీకరణపత్రాలతో ప్రభుత్వ శాఖలో ఉద్యోగాలు పొందుతున్నారని ధ్వజమెత్తారు. ఓ నిరుద్యోగుడు కుల ధృవీకరణ పత్రం కోసం రెవెన్యూ కోసం అర్జీ సమర్పిస్తే రెవెన్యూ అధికారులు అతని కులం ఏది ఏమి అని ఇంటి దగ్గరకు వచ్చి విచారణ చేసి నిజమైన కుల ధృవీకరణ పత్రాలు అందించే విదంగా రెవెన్యూశాఖ అధికారులు పనిచేయాల్సింది పోయి కేవలం డబ్బుకే ప్రాధాన్యత ఇస్తూ ఎస్టీ ఎరుకలి కుల ధృవీకరణ పత్రాలు ఇవ్వడం ఎంత వరకు సబబు అన్ని ప్రశ్నించారు. సంవత్సరాల తరబడి ఉద్యోగాలు లేక వెనుకబడిన తరగతుల జాతిలో ఎస్టీ ఎరుకలి ఒకటి అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కేవలం 2వేలకు పైగా వివిద ప్రభుత్వశాఖలో ఎస్టీ ఎరుకలి తప్పుడు కులధృవీకరణ పత్రాలతో ఉద్యోగాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకునే విదంగా ప్రభుత్వం సహకరించాలని తెలిపారు. కర్నూలు జిల్లాలోని కౌతాళం మండలంలో రెవెన్యూ అధికారి తప్పుడు ఎస్టీ ఎరుకలి కులధృవీకరణ పత్రాని మంజూరు చేయడంతో ఈ విషయం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారిందని గుర్తు చేశారు. నిజమైన జాతికి రెవెన్యూ అధికారులు సమన్వయం చేయలేక తప్పుడు మార్గంలో కుల ధృవీకరణ పత్రాలు ఇస్తూ యువత జీవితాలతో చలగాటం ఆడే విదంగా రెవెన్యూశాఖ అధికారుల పరిపాలన కొనసాగుతుందన్నారు. త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా వివిద ప్రభుత్వశాఖలో ఎస్టీ ఎరుకలి కులధృవీకరణ పత్రాని చూపించుంటూ ఉద్యోగాలు పొందిన వారిపై చర్యలు తీసుకునే విదంగా ఎరుకలి అసోసియేషన్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున్న ఆందోళన కార్యక్రమాలు చేపట్టేందుకు సిద్దమవుతున్నామని అన్నారు. ప్రస్తుతం ఆత్మకూరు పట్టణంలో ఏకలవ్యనగర్‌లో నివాసం ఉంటూ రాష్ట్ర వ్యాప్తంగా ఎస్టీ ఎరుకలి జాతికి జరిగిన న్యాయంపై పోరాటం కొనసాగించే దిశగా ముందుకు వెళ్తామని తమ ఆవేదన విలేకరుల ముందు వ్యక్తం చేశారు.

# శిశువుల ఎదుగుదలకు పౌష్టికాహారం ఎంతో అవసరం..

**కోసిగి, సెప్టెంబరు 20, ప్రభాతవార్త**
పసి పిల్లల, శిశువులు ఎదుగేందుకు పోషకాలతో కూడిన ఆహారాన్ని అందించాలని, ఇది ప్రతి తల్లి గుర్తించుకోవాల్సి అవసరం ఎంతైనా ఉందని స్త్రీ, శిశు, మహిళా సంక్షేమ ప్రాజెక్టు అధికారిణి(సిడిపిఓ) నాగమణి అన్నారు. శుక్రవారం కోసిగి మండలంలోని 69 అంగన్‌వాడీ కేంద్రాలకు సంబందించి పౌష్టికాహార మాసోత్స వాలను సూపర్‌వైజర్‌లు కాత్యాయిని, విజయకుమారి, నాగలక్ష్మిలఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పౌష్టికాహారంపై గర్భిణులకు, బాలింతలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కోసిగి మేజరు పంచాయతీ సర్పంచ్ సంజిపోగు



అయ్యమ్మ, ముఖ్య అతిధిగా హాజరయిన ఈ సమావేశంలో స్త్రీ, శిశు సంక్షేమాధికారిణి నాగమణి మాట్లాడుతూ గర్భిణీలు అప్రమత్తంగా ఉంటూ మూడు నెలల నుండే పోషకాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని, ముఖ్యంగా ఆకుకూరలు, కూరగాయలతో పాటు రాగి గంజి, తదితర వాటిని రోజు భోజనంలో తీసుకోవాలన్నారు. అలాగే రోజూ పిడికెడు వేరుశనగలు కూడా తీసుకుంటే గర్భంలో ఉండే శిశువు బలంగా ఉంటాడని, ప్రసవం కూడా సులభంగా జరుగుతుందన్నారు. ఇక పుట్టిన బిడ్డకు పోషకాలతో కూడిన తల్లిపాలు 6 నెలలు పాటు పట్టించాలని, ఆ తరువాత పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. ఇందుకోసం అంగన్‌వాడీ కేంద్రాలలో అందించే పౌష్టికాహారమైన గ్రుడ్లు, పౌష్టికాహారం, ఇతర ఆహార పదార్థంలు అందిస్తే పిల్లలు బాగా ఎదుగుతారని, ఏలాంటి జబ్బులు కూడా దరిచేరవని సూచించారు. కిశోరబాలికలు కూడా ఆరోగ్యంగా ఉండేందుకు అవసరమైన పోషకాలు కలిగిన భోజనం చేయాలన్నారు. బయట బజారులో చౌకగా దొరికే కల్తీ నూనెలు, కల్తీ పదార్థాలు తీసుకోరాదని, ముఖ్యంగా గర్భిణీ, తల్లి, బిడ్డ, శిశువు, బాలింత, కిశోరబాలికలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండేందుకు సీజనల్‌గా లభించే తాజా కూరగాయాలు, పండ్లు, తదితర వాటిని తీసుకోవాలని సూచించారు. అనంతరం పౌష్టికాహారం పదార్థాలను ప్రదర్శించి అందరికి చూపించారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పి హైస్కూల్‌హెచ్‌ఎం నాగేశ్వరీ, హెల్త్ ఎంపీహెచ్‌వో శ్రీనివాసులు, హెల్త్ సూపర్‌వైజర్ మేరి, కోటేశ్వరమ్మ, రాజేశ్వరీ, హెల్త్ సిబ్బంది సుజాత, భాగ్యమ్మ, అంగన్‌వాడీ సిబిఎస్ అయ్యన్న, అదాని ఫౌండేషన్ విజయ్‌కుమార్, మండలంలోని అన్ని గ్రామాల అంగన్‌వాడీ టీచర్లు, బాలింతలు, తల్లులు, తదితరులు పాల్గొన్నారు.

## వందరోజుల విజయాలపై ప్రజలకు వివరించాలి

**ఆదోని, సెప్టెంబరు 20, ప్రభాతవార్త :** రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడి వందరోజులు పూర్తయినందున ఈ వందరోజుల విజయాలపై సచివాలయ ఉద్యోగులు ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించాలని ఇంచార్జ్ కమీషనర్ అనుపమ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి వందరోజులు పూర్తయినందున 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించుటకు ఉత్తర్వులు జారీ చేశారన్నారు. ఈ కార్యక్రమం పట్టణంలోని అన్ని వార్డు సచివాలయాల్లో ఈ నెల 20నుండి 26వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే/ఇంచార్జ్ మండలంలో రోజుకు ఒక గ్రామాన్ని 7రోజుల పాటు సందర్శిస్తారన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

## శ్రీనవనంది విద్యార్థులకు బంగారు పతకాలు

**నందికొట్కూరు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:** టాటా బిల్డింగ్ ఇండియా స్కూల్ లెవెల్ లో జరిగిన వ్యాసరచన పోటీల్లో శ్రీనవనంది హైస్కూల్ విద్యార్థులు ఆరుగురు విద్యార్థులు వరుసగా బంగారు, వెండి, రజత పతకాలు సాధించినట్లు పాఠశాల చైర్మన్ బి.శ్రీధర్ తెలిపారు. జూనియర్స్ విభాగంలో బంగారు పతకం -ఎస్.సన, వెండి పతకం-టి.వైష్ణవి, రజత పతకం-జి.సుప్రీత, సీనియర్స్ విభాగంలో బంగారు పతకం-షేక్ సన, వెండి పతకం- ఎస్.తుభాఫర్వాన, రజత పతకం -నదియా తబుస్సం వ్యాసరచనలో అత్యంత ప్రతిభ కనపరిచి పతకాలు సాధించారని ఆయన చిన్నారులను అభినంధించారు.

## ఇంటింటికి ఇది మంచి ప్రభుత్వం

**పాములపాడు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:** మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో టిడిపి అధికారలోకి వచ్చి 100 రోజులు పూర్తి అవడంతో ఇంటింటికి ఇది మంచి ప్రభుత్వ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. మండలంలో భానుముక్కల, ఎర్రగూడూరు, ఇస్కాల అయా గ్రామాల్లో ప్రత్యేక అధికారులు, సచివాలయ సిబ్బంది,పంచాయితీ కార్యదర్శులు ఇంటింటికి వెళ్లి ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్లను అతికించారు. గ్రామాల్లో ప్రజలకు 100 రోజుల ప్రభుత్వ పాలన గురించి అవగాహన కల్పించేందుకు ఇంటింటికి మంచి ప్రభుత్వం కార్యక్రమం చేపడుతున్నట్లు ఎంపీడీఓ గోపికృష్ణ వెల్లడించారు. ఈకార్యక్రమంలో అయా గ్రామాల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## సూపర్‌సిక్స్ పథకాలు ఎప్పుడు అమలు చేస్తారు..!

**- వైసిపి మండల కన్వినర్ డేగులపాడు జూటూరు మారయ్య**

**చిప్పగిరి, సెప్టెంబరు 20, ప్రభాతవార్త**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి 100రోజులు అయ్యిందని సూపర్‌సిక్స్ పథకాలు ఎప్పుడు అమలు చేస్తారని,ప్రజలను మోసం చేయడానికి వాగ్దానాలు చేస్తారా..అని చిప్పగిరి మండల వైసిపి కన్వినర్ డేగులపాడు జూటూరు మారయ్య ప్రశ్నించారు. శుక్రవారం చిప్పగిరిలో ప్రభాతవార్తతో ఆయన మాట్లాడుతూ 100రోజుల కిందట జరిగిన ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో అధికారం చేపట్టిందన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు సూపర్‌సిక్స్ పథకాల వాగ్దానాలు ఇచ్చారని అయితే వాటి అమలు మరిచి వందరోజుల పరిపాలనపై గ్రామాల్లో ప్రజల్లోకి వెళ్లండని ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని ఈ మోసాలను ప్రజలు గమనించాలని ఆందోళన వ్యక్తం చేశారు. అమ్మఒడి ఎక్కడ,ఉచిత సిలిండర్లు ఎక్కడ,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఎక్కడ అంటూ ఆరోపించారు. వైసిపి ప్రభుత్వంలో జగన్‌మోహన్‌రెడ్డి మాట ఇచ్చిన ప్రకారం నవరత్నాలు అమలు చేసి ప్రతిసారి బటన్‌నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బులు జమచేసిన విషయం గుర్తు చేశారన్నారు. ఈవిఎంల ద్వారా గెలిచిన ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుంది తప్ప వారి పథకాల అమలు పూర్తిగా మరిచారన్నారు. గ్రామాల్లో ప్రజల ముందుకు సూపర్‌సిక్స్ అమలు చేశామని వెళ్తారా..ఉచిత సిలిండర్లు ఇచ్చామని వెళ్తారా..ఉచిత బస్సు సౌకర్యం కల్పించామని వెళ్తారా..లేకపోతే ఎంతమంది ఉంటే అంతమందికి అమ్మఒడి ఇచ్చామని వెళ్తారా..? అని ఆరోపించారు.

## పర్యావరణ పరిరక్షణకై మొక్కలను నాటుదాం

**:- అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ ఎస్ పకీరప్ప**

**తుగ్గలి, సెప్టెంబరు 20, ప్రభాతవార్త :** పర్యావరణ పరిరక్షణకై ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ ఎస్ పకీరప్ప పేర్కొన్నారు. మండల కేంద్రమైన తుగ్గలిలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల నందు ఆ పాఠశాల ఎస్ఓ షహీన్‌తో కలిసి ప్లాంట్ ఫర్ మదర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ ఎస్ పకీరప్ప మాట్లాడుతూ పాఠశాల పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పరిసరాల పరిశుభ్రత కోసమే స్వచ్ఛతాహి సేవ అని తెలిపారు. చెట్లను పెంచడం ద్వారా మనుషులకు కావలసిన ఆక్సిజన్‌ను ఉత్పత్తి చేస్తాయన్నారు. ఏపిఓ రామకృష్ణ,క్లస్టర్ టిఏ వెంకప్ప,ఈసి ప్రదీప్ కుమార్, టిఏలు రామకృష్ణ,చంద్రశేఖర్,జిసి,ఫీల్డ్ అసిస్టెంట్లు బాలు,సతీష్ పలువురు పాల్గొన్నారు.

## విద్యార్థులకు జనసేన సన్మానం

**నందికొట్కూరు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:** పట్టణంలో 2024 నీట్ ఎంట్రెన్‌లో ప్రతిభ చాటి ఎం.బి.బి.ఎస్. సీట్లు సాధించిన ద్రాక్షాయని, దక్షిత, సాయితేజ, విక్రమ్‌లను జనసేన పార్టీ నాయకులు శ్రీరామ థియేటర్ అధినేత రామిరెడ్డి ఆధ్వర్యంలో వారికి దుశ్శాలువలు కప్పి ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకులు మధు, రాము, సంపత్‌కుమార్, రాజు, పుష్పకుమార్, బాలలరాజు, రమేష్, పరశురాం తదితరులు పాల్గొన్నారు.

## వెల్పనూర్ గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం

**వెలుగోడు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:** అందరి మంచి కోరుతూ రాష్ట్ర ప్రగతికి పాటుపడుతూ ప్రజలతో ఇది మంచి ప్రభుత్వం అనిపించుకుంది కూటమి సర్కారు. దిగ్విజయంగా 100 రోజుల పాలనను పూర్తిచేసుకున్న సందర్భంగా " ఇది మంచి ప్రభుత్వం పోస్టర్"ని అదేవిధంగా నిరుద్యోగులకు డిఎస్సీ నోటిఫికేషన్, పేదలకు రూ.4 వేల పెన్షన్, ప్రభుత్వ ఉద్యోగులకు 1వ తారీఖు జీతాలు, 5 రూపాయలకే అకలితీర్చే అన్న క్యాంటీన్, ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు లాంటి పథకాల గురించి వెలుగోడు మండల వెల్పనూర్ గ్రామంలో శుక్రవారం ఇంటింటికి తిరిగి తెలియజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ హరికృష్ణ, ఎంపీడీఓ అమానుల్లా, తెలుగుదేశం పార్టీ నాయకులు పోతం క్రిష్ణారెడ్డి, అన్నారపు శంకర్‌రెడ్డి, అంకిరెడ్డి, ఆర్ శంకర్‌రెడ్డి, పరమేష్‌రెడ్డి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దామాషా ప్రకారం సీట్లు పెంచాలి

దేవనకొండ, సెప్టెంబరు 20, ప్రభాతవార్త : జిల్లాలో ఉన్న కస్తూరిబా గాంధీ,నవోదయ,గురుకుల,మైనార్టీ బాలబాలికల వసతి గృహాల్లో వెనుకబడిన కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంత విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని దామాషా ప్రకారం సీట్లు పెంచాలని జిల్లా ఎస్‌సి,ఎస్‌టి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కాకర్ల శాంతికుమార్ అన్నారు. శుక్రవారం కర్నూలు కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ఎస్‌సి,ఎస్‌టిల సంక్షేమం అమలు పిసిఆర్/పిఓఏ చట్టాలు-జిల్లాస్థాయి విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కలెక్టర్ రంజిత్‌భాషా,ఎంపి బస్తిపాటి నాగరాజు,కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి,జాయింట్ కలెక్టర్ నవ్య,ఎస్పీ బింధు మాదవ్,సోషల్ వెల్ఫేర్ డిడి రంగలక్ష్మీదేవి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కాకర్ల శాంతికుమార్ మాట్లాడుతూ జిల్లాలో పేద మధ్య తరగతి విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉందని కానీ జిల్లాలో కస్తూరిబా,నవోదయ,గురుకుల, మైనార్టీ బాలబాలికల వసతి గృహాల్లో పాఠశాలలో సీట్లు మాత్రం తక్కువగా ఉన్నాయని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి దామాషా ప్రకారం విద్యార్థుల భవిష్యత్తు కోసం అదనంగా సీట్లు పెంచేందుకు కృషి చేయాలని కోరారు.

## రైతుల సమస్యలను పరిష్కరించండి

**పాములపాడు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:** గ్రామాల్లో రెవిన్యూ సదస్సులు నిర్వహించి రైతుల సమస్యలను పరిష్కరించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు స్వాములు డిమాండ్ చేశారు. శుక్రవారం పాములపాడు మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతుల పొలాలను సర్వేచేయాలని గతంలో అదేశించారని అయితే తక్కువ సమయంలో గ్రామాల్లో ఉన్న పొలాలను ఏవిధంగా కొలతలు వేస్తారని ప్రశ్నించారు. తప్పుల తడకగా రీసర్వే చేయడంతో ప్రస్తుతం ఈక్రాప్ బుకింగ్‌లో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాయితీ విత్తనాల విషయంలో ప్రభుత్వం నుండి సహాయం అందడం లేదని ప్రభుత్వం త్వరిగతిన రెవిన్యూసదస్సులు నిర్వహించి తప్పులు సరిదిద్దాలని కోరారు.

## డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయాలి

**ఆదోని రూరల్, సెప్టెంబరు 20, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కపటి గ్రామంలో సిసిరోడ్లతో పాటు డ్రైనేజీ కాలువలు కూడా ఏర్పాటు చేయాలని జైభీమ్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గుమ్మల రాజేంద్ర, మండల కార్యదర్శి సుధాకర్‌లు అన్నారు. శుక్రవారం జైభీమ్ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పిఆర్‌డిఈని కలిసి సమస్యను విన్నవించి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో సిసిరోడ్లు,డ్రైనేజీ కాలువలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కావున సిసిరోడ్లతో పాటు డ్రైనేజీ కాలువలు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఆనంద్, శాంతిరాజు, మోహన్, హాజీవలిలు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమము ఏర్పాటు

**నందికొట్కూరు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:** పట్టణ పరిధిలోని 15వ వార్డు బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి నగర్‌లో మదర్ థెరిస్సా స్కూల్ ఫార్ ది బ్లైండ్ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమాన్ని శుక్రవారం ఆర్ట్ ఆఫ్ లివింగ్ జిల్లా కో-ఆర్డినేటర్ శ్రీనివాస్‌కుమార్, లింగన్నగౌడ్, వార్డు కౌన్సిలర్ కృష్ణవేణమ్మ, ఇన్‌చార్జ్ బ్రహ్మయ్య ఆచారి ప్రారంభించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు 60 సంవత్సరాలు పైబడిన వృద్దులకు ఉచితంగా ఆశ్రయం కల్పిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పవన్‌కుమార్, లోకేష్, షేక్‌సావి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సంకిరేణిపల్లెలో ఇదిమంచి ప్రభుత్వ కార్యక్రమం

**పగిడ్యాల, సెప్టెంబరు 20, ప్రభాతవార్త :** పగిడ్యాల మండలం సంకిరేణిపల్లె గ్రామ పంచాయతీ, తూర్పు వనములపాడు నందు శుక్రవారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో బాగంగా హౌస్‌టు హౌస్ వెళ్లి స్టికర్లు అంటించారు. గ్రామపంచాయతీ సర్పంచ్ యర్రం ప్రభాకరెడ్డి, ఇన్‌చార్జ్ ఎంపిడిఓ నాగరాజు, మండల విస్తరణాధికారిబిఎల్. నాగేంద్రయ్య, పంచాయతీ కార్యదర్శి కొట్ట వెంకటేష్, పంచాయతీ ప్రత్యేక అధికారి ఐసిడిఎల్ సూపర్‌వైజర్ ,గ్రామ సచివాలయ సిబ్బంది.టిడిపి నాయకులు, పార్టీ ప్రతినిదులు, గ్రామపెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## కె వెంకటాపురంలో డెంగ్యూ కేసు నమోదు?

**దేవనకొండ, సెప్టెంబరు 20, ప్రభాతవార్త**

మండలంలోని కె వెంకటాపురం గ్రామంలో ఏడు సంవత్సరాల బాలికకు అనుమానితపు డెంగ్యూ కేసు నమోదు అయినట్లు సబ్ యూనిట్ ఆఫీసర్ సాయిబాబా తెలిపారు. డెంగ్యూ సోకిన బాలిక ఇంటి పరిసరాలతో పాటు గ్రామంలో దోమల మందు పిచికారి చేయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ జిఓ రంగస్వామి,ఎంఎల్‌హెచ్‌పి గంగాధర్,ఏఎన్ఎం శివమ్మ,ఆశలు పాల్గొన్నారు.

## మొక్కలు నాటుదాం..పర్యావరణాన్ని పరిరక్షిద్దాం..

**దేవనకొండ, సెప్టెంబరు 20, ప్రభాతవార్త**

ప్రతిఒక్కరు విధిగా మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షిద్దామని సర్పంచ్ అరుణ్‌కుమార్ అన్నారు. స్వచ్ఛతహి సేవా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని తెర్నేకల్ గ్రామంలో సర్పంచ్ అరుణ్‌కుమార్ బెల్లందొడ్డి రస్తాలో ఏర్పాటు చేసి చెత్త సేకరణ షెడ్ దగ్గర మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ అరుణ్‌కుమార్ మాట్లాడుతూ మన దేశం ప్రధానమంత్రి నరేంద్రమోడీ 2014అక్టోబరు 2వ తేదీన ప్రారంభించి 2024అక్టోబరు 2వ తేదీకి పదేళ్లు అవుతున్న సందర్భంగా ఈ చెట్లు నాటే కార్యక్రమం తలపెట్టారన్నారు. చెట్లను పెంచడం వలన వాతావరణం కూడా కాలుష్యం కాకుండ ప్రజలకు మంచి ఆక్సిజన్ కూడా అందిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాముడు,సచివాలయ సిబ్బంది,పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## జొన్నగిరి చేపల చెరువు,ఆటోస్టాండ్‌కు వేలంపాట..

**తుగ్గలి, సెప్టెంబరు 20, ప్రభాతవార్త**

మండల పరిధిలోని జొన్నగిరి గ్రామంలో ఉన్న చెరువులో ఏడాది కాలం పాటు చేపల పెంపకానికి ఇంచార్జ్ ఈఓఆర్‌డి,ఆ గ్రామ పంచాయతీ సెక్రటరీ ఆధ్వర్యంలో బహిరంగ వేలం పాటను నిర్వహించారు. వేలంపాటలో పాల్గొనేందుకు 15మంది వ్యక్తులు గ్రామ పంచాయతీకి రూ.50వేలు డిపాజిట్ చెల్లించి వేలంపాటలో పాల్గొన్నారు. సర్కారు వారి పాట రూ.2లక్షల20వేలతో మొదలయ్యింది. చెరువులో చేపలు పెంపకాన్ని దక్కించుకునేందుకు వేలంపాటలు పాడేవారు పోటాపోటీ పడ్డారు. చివరికి చేపల చెరువు వేలంపాట పోటీలో జొన్నగిరి గ్రామానికి చెందిన కాటినేని పుల్లన్న రూ.15లక్షలకు దక్కించుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ ఈఓఆర్‌డి,పంచాయతీ సెక్రటరీ గోపాల్ మాట్లాడుతూ చేపల వేలంపాటను దక్కించుకున్న వ్యక్తి చెరువుపై ఆధారపడి చెరువులో చేపలను మాత్రమే పెంచుకుని జీవనం కొనసాగించాలన్నారు. చెరువులోని నీటిని ఏమాత్రం బయటకు వదలరాదని అన్నారు. ఆటోస్టాండ్‌కు సర్కారు వారి పాట రూ.30వేలతో మొదలైంది. రూ.34,500లకు తలారి కుమార్ వేలంపాటను దక్కించుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఓబులేసు,ఎంపిపి ఎర్రనాగప్ప,విద్యాకమిటీ చైర్మన్ మీదే రవి,టిడిపి సీనియర్ నాయకుడు బాలన్న,బిసి సెల్ మండల అధ్యక్షుడు సంఘాల కృష్ణ,లక్ష్మణ్‌స్వామి,హోటల్ మల్లి,జయరాముడు,కావలి అంజి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మండల స్థాయి స్కూల్ గేమ్స్

పత్తికొండ, సెప్టెంబరు 20, ప్రభాతవార్త : పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో పత్తికొండ మండల స్థాయి టోర్నమెంట్,కమ్ సెలెక్షన్స్ శుక్రవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మండల ఎంఈఓ జి రమేష్‌బాబు,ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం వి మాలతి,జిల్లా పిఈటి మరియు ఎస్‌ఏపిఈ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి చందునాయక్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ క్రీడాకారులనుద్దేశించి మాట్లాడుతూ క్రీడలు ఆడటం వలన శారీరకంగా దృడంగా ఉండడమే కాకుండ మానసిక ఒత్తిడిని తగ్గించడంలో ముఖ్యపాత్ర పోషిస్తుందన్నారు. హెచ్ఎం మాలతి మాట్లాడుతూ బాలికలు చదువుతో పాటు క్రీడల్లో బాగా రాణించాలన్నారు. ఈ క్రీడల్లో దాదాపు 19కిపైగా ప్రభుత్వ గురుకుల,కెజిబివి,ప్రైవేటు పాఠశాలల విద్యార్థిని,విద్యార్థులు దాదాపు 400మందికిపైగా పాల్గొన్నారు. విద్యార్థినీలకు ప్రత్యేకంగా గురుకుల,కెజీబివి పాఠశాలలో సెలక్షన్స్ నిర్వహించారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులకు డొక్క సీతమ్మ మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయడం జరిగిందని పత్తికొండ మండల కోఆర్డినేటర్ ఆగోల రాజేష్ పిడి తెలిపారు. ఈ క్రీడల్లో ఎంపికైన విద్యార్థులు ఈ నెల 24న జరిగే నియోజకవర్గ స్థాయి క్రీడల్లో పాల్గొనాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు నరసన్న,మధుసుదన్,హనుమంతమ్మ, రుక్మిణి, రజియాభాను, దేవిభాయి, హనుమన్న,నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే గ్రామాల అభివృద్ధి

**పెద్దకడుబూరు, సెప్టెంబరు 20, ప్రభాతవార్త**

పరిసరాల పరిశుభ్రతతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని ఇందుకు ప్రతిఒక్కరు కృషి చేయాలని టిడిపి నేత రమాకాంత్‌రెడ్డి,ఏపిజిబి బ్యాంకు మేనేజర్ రంగప్ప,గ్రామ సర్పంచ్ రామాంజినేయులు అన్నారు. శుక్రవారం స్వచ్ఛతహీ సేవా కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన పెద్దకడుబూరులో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో అక్టోబరు 2వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని ఈ కార్యక్రమంలో గ్రామాల్లో లోపించిన పారిశుద్ధ్య పనులు చేపట్టడం జరుగుతుందని అలాగే రోడ్లపై చెత్తచెదారాన్ని తొలగించి ప్రజలకు ఇబ్బంది లేకుండ చూసుకోవాలన్నారు. ప్రజలు కూడా తమ ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుని గ్రామ అభివృద్ధికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చెట్లు ప్రగతికి మెట్లు

**- ఇన్‌చార్జ్ ఎంపిడిఓ నాగరాజు**

**పగిడ్యాల, సెప్టెంబరు 20, ప్రభాతవార్త:** చెట్లు ప్రగతికి మెట్లని ఇన్‌చార్జ్ ఎంపిడిఓ నాగరాజు అన్నారు. మండల కేంద్రమైన పగిడ్యాల గ్రామపంచాయతీలో స్వచ్ఛతహిసేవ కార్యక్రమం నాల్గవ రోజు చెట్లు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈసందర్భంగా ఇన్‌చార్జ్ ఎంపిడిఓ నాగరాజు,మండల విస్తరణాధికారి బిఎల్ నాగేంద్రయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఒకొక్క చెట్టును నాటాలనీ, తల్లి పేరుతో ఒక మొక్కను నాటి మ్యాప్స్‌మై ఇండియాను ఉపయోగించి చెత్త దిబ్బలను గుర్తించి తొలగించాలన్నారు. పారిశుద్ధ్యకార్మికులను గుర్తించి ప్రభుత్వ పథకాలతో వాటిని అనుసందానం చేయుటకు తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి మురళీమోహన్‌రెడ్డి ,పంచాయతీ కార్యదర్శి ఉపేంద్రారెడ్డి, సచివాలయ సిబ్బంది వైద్యసిబ్బంది , అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రసాదాల నాణ్యతపై శ్వేతపత్రం విడుదల చేయాలి

**-విశ్వహిందూ పరిషత్ దక్షిణాంధ్ర రాష్ట్ర అధ్యక్షులు నందిరెడ్డి సాయిరెడ్డి**

**కర్నూలు విద్య, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్ర ప్రసాదమైన లడ్డు ప్రసాదం నాణ్యత విషయమై గత ప్రభుత్వం సదరు ప్రసాదం తయారిలో జంతువుల కొవ్వునుండి తీసిన నెయ్యివాడారని సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పడంతో హిందూ సమాజం విపరీతమైన అందోళన చెందుతుందని విశ్వహిందూ పరిషత్ దక్షిణాంధ్ర రాష్ట్ర అధ్యక్షులు నందిరెడ్డి సాయిరెడ్డి పేర్కొన్నారు. ఈసమస్య ఒక్క తిరుమల తిరుపతి ఆలయంలో మాత్రమే జరిగిందా..?లేక రాష్ట్రంలో ఇతర ప్రధాన ఆలయాల్లో కూడ ఇటువంటి పరిస్థితి ఉందా ఖచ్చితమైన సమాచారంతో తగిన సాక్ష్యాధారాలతో హిందూ సమాజానికి సమాధానం చెప్పాలని దీని కొరకు ఒక రిటైర్డు సుప్రీంకోర్టు జడ్జిని చైర్మన్‌గా ఉంచి ప్రధాన ధార్మిక సంస్థల ప్రతినిధులను సభ్యులుగా ఉంచి రాష్ట్రంలో అన్ని ప్రధాన ఆలయాల్లో తనిఖీలు నిర్వహించి ఒక విస్తృతమైన నివేదిక ప్రజల ముందు ఉంచాలని విశ్వహిందూ పరిషత్ డిమాండ్ చేస్తుందన్నారు. ప్రసాదాల తయారీలో ఏదైన అపరాధం జరిగిందని తేలితే వారిపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిసి మద్దిలేటి, జిల్లా అధ్యక్షులు ప్రకాష్, రాష్ట్ర సహకార్యదర్శి సండడి మహేష్, రాష్ట్ర కోశాధికారి టి ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఎన్.ఎం.ఎం.ఎస్. ఒక వరం లాంటిది

**నందికొట్కూరు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు నేషనల్ మీన్స్‌కమ్‌మెంట్ స్కాలర్‌షిప్పు ఓ వరంలాంటిదని మండల విద్యాధికారి పి.సుబాన్ తెలిపారు. శుక్రవారం కర్నూలు రవీంద్రటాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ పి.బి.వి.సుబ్బయ్య, వడ్డెమాన్ జిల్లా పరిషత్ పాఠశాలలో 8వ తరగతి చదువుతు ఎన్.ఎం.ఎం.ఎస్.పరీక్షకు సిద్దమవుతున్న విద్యార్థులకు స్టడి మెడియల్ మరియు నోట్ బుక్స్ యం.ఇ.ఓ. చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. మంచి మార్కులు సాధించి స్కాలర్‌షిప్పుకు అర్హత సాధిస్తే ఏడాదికి రూ.12 వేలు చొప్పున నాలుగు సంవత్సరాలు అందజేయ బడుతుందని పేద విద్యార్థులు కష్టపడి చదువుకుంటే మంచి భవిషత్తు ఉంటుందని ఈ మెటీరియన్‌ను సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి సంవత్సరం పేద విద్యార్థుల కొరకు స్టడి మెటీరియల్ అంధిస్తున్న కరస్పాండెంట్‌కు యం.ఇ.ఓ. అభినంధనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డి.ఈశ్వరయ్య, అధ్యాపకులు అల్లిహుస్సేన్, రఫిఅహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## హొళగుందలో పత్తి ప్రదర్శన క్షేత్రం

**హొళగుంద, సెప్టెంబరు 20, ప్రభాతవార్త :** జననీ సీడ్స్ వారు శుక్రవారం మండల కేంద్రమైన హొళగుందలో కూడ్లూరు ఈరప్ప పొలంలో జననీ ఎస్ఎస్ఎస్ బిటి-2 పత్తి ప్రదర్శన క్షేత్రం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కంపెనీ జోనల్ మేనేజర్ టి వెంకటేశ్వరరావు హాజరై పత్తి సాగుపై రైతులకు సలహాలు,సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతికూల వాతావరణంలో కూడా తెగుళ్లను సైతం తట్టుకుని మంచి కాపు కలిగి పత్తి తీతకు కూడా అనుకూలమైందని మరియు అన్ని నేలలకు అనువైన రకం మంచి దిగుబడులను ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా డిస్ట్రిబ్యూటర్ బిస్మిల్లా,ఫర్టిలైజర్స్ ప్రొపరేటర్ ఎం సైఫుల్లాతో పాటు హొళగుంద,ఆలూరు,హాలహర్వి మండలాల నుండి సుమారు 1000మంది రైతులు పాల్గొని పత్తి క్షేత్ర ప్రదర్శనను సందర్శించారు. ఈ రకం ఈ ఏడాది కాలంలో దాదాపు 16నుండి 18క్వింటాళ్ల దిగుబడిని ఇస్తుందని వారి అభిప్రాయాన్ని తెలియజేశారు.

## వైద్య విద్యను ప్రైవేటీకరించే చర్యలను విరమించుకోవాలి

**ఆదోని, సెప్టెంబరు 20, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం వైద్య విద్యను ప్రైవేటీకరించే చర్యలను విరమించుకోవాలని పిడిఎస్‌యు జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు అఖండ,మహేంద్రబాబులు డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని నారాయణ కళాశాల నుండి ర్యాలీగా వచ్చి జిమ్ దగ్గర ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం కొత్తగా ప్రారంభించిన 17 వైద్య కళాశాలల్లో 5 కళాశాలలు ఈ ఏడాది ప్రారంభం కావాల్సి ఉంది కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కళాశాలల నిర్మాణాలు నిలిపివేసి పబ్లిక్ ప్రైవేట్ పీపుల్స్,పార్ట్‌నర్‌షిప్ విధానంలో నిర్మిస్తామని చెబుతూ ప్రైవేటీకరణ చేయడం దారుణమన్నారు. అలాగే ఈ విద్యా సంవత్సరం రాష్ట్రానికి రావాల్సిన 700మెడికల్ సీట్లు విద్యార్థులు కోల్పోతున్నారన్నారు. అలాగే నేషనల్ మెడికల్ కమీషన్(ఎన్ఎంసి) పులివెందుల కళాశాలకు యిస్తామన్న 50సీట్లను కూడా వద్దని రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసిందని దీంతో వైద్య విద్యను చదవాలనుకునే పేద విద్యార్థులకు తీరని అన్యాయం జరిగిందన్నారు. తక్షణమే సెల్ఫ్‌ఫైనాన్స్ విధానం పేరుతో పేద,దళిత,మైనార్టీ విద్యార్థులను వైద్య విద్యకు దూరం చేసే 107,108 జీఓలను తక్షణమే రద్దు చేయాలని వైద్య విద్యను,ఆసుపత్రులను ప్రైవేటీకరించే చర్యలు ప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు డివిజన్ నాయకులు మహేష్,రవి కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## చెత్త సంపద కేంద్రాలను అక్టోబరు రెండు లోపు పూర్తి చేయాలి

**- చిప్పగిరి ఇంచార్జ్ ఈఓపిఆర్‌డి బాలన్న**

**చిప్పగిరి, సెప్టెంబరు 20, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన చిప్పగిరితో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో చెత్త సంపద కేంద్రాలను అక్టోబరు 2వ తేదీ లోపు పూర్తి చేయాలని చిప్పగిరి మండల ఇంచార్జ్ ఈఓపిఆర్‌డి టి బాలన్న పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన చిప్పగిరిలో గ్రామ సర్పంచ్ దాసరి గోవిందరాజులు ఆధ్వర్యంలో గ్రామ సచివాలయ పంచాయతీ కార్యదర్శి సురేంద్రనాథ్‌తో కలిసి చెత్త సంపద కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ ఈఓపిఆర్‌డి బాలన్న మాట్లాడుతూ గ్రామాల్లో చెత్తను గ్రామ చెత్త సంపద కేంద్రాల్లో పారిశుద్ధ్య కార్మికులు వేయాలన్నారు. అన్ని గ్రామాల్లో అక్టోబరు 2వ తేదీలోపు చెత్త సంపద కేంద్రాలను పూర్తి చేసి తీరాలన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు మండలంలో పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామంలో మురికి నీరు నిల్వ ఉండకుండ ఎప్పటికప్పుడు తొలగించి బ్లీచింగ్ పౌడర్ చల్లి నీటి ట్యాంకులను శుభ్రపరుస్తున్నట్లు తెలిపారు. ముందస్తు చర్యల్లో భాగంగా ప్రజలు రోగాల బారిన పడకుండ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి నేడు ఎమ్మెల్యే రాక

**మద్దికెర, సెప్టెంబరు 20, ప్రభాతవార్త :** మండల పరిధిలోని బొమ్మనపల్లి గ్రామంలో నేడు శనివారం జరిగే ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కెఈ శ్యాంబాబు విచ్చేయుచున్నట్లు ప్రోగ్రాం స్పెషల్ ఆఫీసర్ మద్దిలేటి స్వామి శుక్రవారం తెలిపారు. ఈ కార్యక్రమానికి వివిధ శాఖల అధికారులు,ప్రజాప్రతినిధులు హాజరు కావాలని ఆయన కోరారు.

## వందరోజుల్లోనే పాలనపై చంద్రబాబు మార్క్..

**- తారాపురం నుండి 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమానికి శ్రీకారం**

**పెద్దకడుబూరు, సెప్టెంబరు 20, ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సిఎంగా చంద్రబాబునాయుడు బాధ్యతలు చేపట్టి వందరోజుల్లోనే రాష్ట్రంలో అభివృద్ధిపై చంద్రబాబు మార్క్ స్పష్టంగా కనబడుతుందని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్‌రెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వందరోజులు పూర్తయిన సందర్భంగా శుక్రవారం చేపట్టిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం మండల పరిధిలోని తారాపురం గ్రామంలో వెలసిన శ్రీ గిడ్డాంజనేయస్వామికి ప్రత్యేక పూజలు చేసి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అనంతరం తారాపురం,చిన్నకడుబూరు,నౌలకల్ గ్రామాల్లో ఎంపిడిఓ జనార్ధన్,ఎంఈఓ రామ్మూర్తి ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారు. ఇంటింటికి తిరిగి వందరోజుల్లో చేపట్టిన సంక్షేమ పథకాలపై కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రమాకాంత్‌రెడ్డి మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే వృద్దులు, వికలాంగుల పింఛన్లు పెంచిందని,రైతులకు శాపంగా మారిన టైటిల్‌లీడ్‌ను రద్దు చేసిందని,అన్నాక్యాంటీన్లను పునఃప్రారంభించి తదితర హామీలను నెరవేర్చి ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నకడుబూరు టిడిపి నాయకులు ఎంజి నరసన్న,కలగట్ల లక్ష్మన్న,కల్లు లక్ష్మన్న, రామాంజినేయులు,తారాపురం టిడిపి నాయకులు నరసప్ప, నౌలకల్ టిడిపి నాయకులు నాగేష్,నరసింహులు, మానప్ప, అయ్యప్ప,రాజు తదితరులు పాల్గొన్నారు.

## అందరి సహకారంతో గ్రామ సమస్యలను పరిష్కరిస్తాం..

**చిప్పగిరి, సెప్టెంబరు 20, ప్రభాతవార్త**

గ్రామంలో అందరి సహకారంతో సమస్యలు గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని ఏపిఓ మాధవశంకర్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని బంటనహాల్ గ్రామంలో సర్పంచ్ సుశీలమ్మ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపిఓ మాధవశంకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 100రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా గ్రామాల్లో అభివృద్ధి పనులను గుర్తించి వాటి నివేదికలు ప్రభుత్వానికి పంపవలసి ఉండగా ఈ నేపథ్యంలో గ్రామస్తులు కలిసి సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో సిసిరోడ్లు,డ్రైనేజీలు,ఫారంఫండ్లు,గ్రావెల్ రోడ్లు తదితర పనులను గుర్తించినట్లు వీటి మంజూరుకు ఉపాధి నిధుల నుండి మంజూరు చేయుటకు నివేదికలు తయారు చేసి పంపుతున్నట్లు తెలిపారు. అలాగే గ్రామంలో అభివృద్ధి పనులు పంచాయతీ ద్వారా తీర్మాణం చేసిన వాటిని కూడా పంపుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.


**DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT 2) 1st Floor, Triveni Complex, Abids, Hyderabad 500001**

**Case No. OA/198/2024**

**Summons under sub-section (4) of Section 19 of the Act, read with sub-ule (2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules, 1993.**

**PUNJAB NATIONAL BANK,** Nandyal Branch, Presently parked at Circle SASTRA Centre, 27-33-40, 1st Floor, Gudavalli Vari Street, Besant Road Cross, Governerpet Vijayawada-520002, Rep. By its Chief Manager B Anil Kumar ...APPLICANT

AND

**Sri Manchala Damodhar Reddy ....DEFENDANT**

**Summons under Sub-Section (4) of Section 19 of the Act, rend with sub-rule (2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules, 1993.**

To:
**Sri Manchala Damodhar Reddy**
S/o Late Ramachandra Reddy, Representing his father Sri Manchala Ramachandra Reddy (Since Diseased) Door No.2/465, MRR Apartments, Srinivasa Nagar, Nandyala, Nandyala, A.P-518501 ....Defendant

WHEREAS, OA/198/2024 was listed before Hon'ble Presiding Officer on 11-09-2024
WHEREAS this Hon'ble Tribunal is pleased to issue summons/notice on the said Application under section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of **Rs.29,36,712.25/-** application along with copies of documents etc. annexed). In accordance with sub-Section(4) of section 19 of the Act, you, the defendants are directed as under:-
(i) to show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii)you are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, ending hearing and disposal of the application for attachment of properties;
(iv)you shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal; (v)you shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Presiding Officer on **22-10-2024** at 10:30A.M.failing which the application shall be heard and decided in your absence.
Given under my hand and the seal of this Tribunal on this date: 19-09-2024

**Signature of the officer Authorized to Issue summons.**



**NATIONAL SEEDS CORPORATION LIMITED**
**(A Government of India Undertaking)**
**"An ISO 9001:2015 & ISO 14001:2015 Company"**
**REGIONAL OFFICE, 17-11,Tukaram Gate, Lalaguda, Secunderabad-500017.(TG) PH: 040 -27731152, 27730635**
**Mail ID- rm.secunderabad@indiaseeds.com**

**NOTICE INVITING E-TENDER**

National Seeds Corporation Limited, Regional office, Secunderabad invite tenders through e-tendering for purchase of Bengal Gram JAKI 9218 and JG 11 Certified or Truthfully Labelled (TL) seeds from reputed seed producers / suppliers. Tender Document can be downloaded from **website https://indiaseeds.enivida.com from 20.09.2024, 16.00 hrs.** The Tender fee is Rs.1180 and for further details visits our **website www.indiaseeds.com.** Tenders without Tender Fee and EMD will be rejected. Last Date for submission of online tender is 04.10.2024 till 14.00 hrs. and the date of opening technical bid is 04.10.2024 at 14.30 hrs. If opening date happens to be holiday, the tender will be opened on next working day. If any changes will be placed only on NSC web-site.

**No. 1(23)/Mktg(Bengal Gram) / NSC-HYD/2024-25/**
**Date: 20.09.2024**

**Regional Manager**
**National Seeds Corporation**
**Secunderabad**

# జనం మెచ్చేలా వంద రోజుల పాలన- ఎమ్మెల్యే

**జూపాడుబంగ్లా, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త**

వైకాపా ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసి సంక్షోభం స ృష్టించిందని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లోనే సంక్షేమం వైపు ముందుకు తీసుకెళ్లతున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే దక్కుతుందని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూరైన సంధర్భంగా రాష్ట్రప్రభుత్వం చేపట్టిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండ్లెం గ్రామంలో ప్రజావేదిక సభ నిర్వహించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమం, అభివ ృద్ధి వైపు దూసుకుపోతూ మొదటి వంద రోజుల్లోనే ప్రజల చేత ఇది మంచి ప్రభుత్వం అనిపించుకుంటుందన్నారు. టిడిపీ కూటమి ప్రభుత్వం గత వందరోజుల పాలనలో ఎన్నో అద్బుతాలు సాధించిందన్నారు. చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ సారద్యంలో కూటమి ప్రభుత్వం ప్రజారంజక పాలన అందిస్తుందన్నారు. వంద రోజుల్లోనే 100కు పైగా అభివ ృద్ధి, సంక్షేమం కార్యక్రమాలను అమలు చేసి తనకున్న పరిపాలనా అనుభవం ఏపాటిదో చంద్రబాబు చాటుకున్నారన్నారు. అధికారం చేపట్టగానే అమరావతి రాజదానికి 15వేల కోట్ల నిధులను కేంద్రం ప్రభుత్వం




నుంచి సాధించిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వ ృద్ధులకు రూ4 వేలు పింఛన్, దివ్యాంగులకు రూ. 6 వేల చొపున క్రమం తప్పకుండా అందిస్తున్నామన్నారు. ప్రతి నెల ఒకటోవ తేదినే ఉద్యోగులకు జీతాలు, రిటైర్డ్ ఉద్యోగులకు ఫించన్లు అందిస్తున్న గణత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. గత వైసీపి ప్రభుత్వంలో జీతాలు, పింఛన్లు ఎప్పుడు ఇస్తారో తెలియక ఉద్యోగులు, పెన్షర్లు ఎదురు చూసే పరిస్థితి ఉండేదన్నారు. ప్రజల నమ్మకాలకు అనుగుణంగా తమ ప్రభుత్వం అన్నీ వర్గాల ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా ముందుకు సాగుతుందన్నారు. వైసిపి హయంలో వివాదస్పందగా మారిన ల్యాండ్ టైటిలింగ్ యాక్టును రద్దు చేయడం జరిగిందన్నారు. పేదల కడుపు నింపడమే లక్ష్యంగా ప్రభుత్వం అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వ అయాంలో గ్రామ పంచాయితీలకు నిధులు రాత్రి అకౌంట్లలో జమ అయితే తెల్లవారే లోపల అకౌంట్లలో నిధులు ఖాళీ చేయించిన గజదొంగ జగన్ అని అన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి పదజకం కింద నియోజక వర్గం అబివ ృద్ధి కోసం రూ2.50 కోట్లు నిధులు మంజూరు కావడం జరిగిందన్నారు. అనంతరం స్వచ్ఛతాసేవాహి కార్య క్రమం కింద పాఠశాల అవరణలో ఎమ్మెల్యే మొక్కలు నాట్టారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ అఫీసర్ రాజు, ఎంపిడిఓ నూర్జాహాన్, డిప్యూటీ తహశీల్థార్ నాగన్న, సిఐ సుబ్రమణ్యం, సిడిపిఓ మంగవల్లి, ఏఓ క ృష్ణారెడ్డి, జనసేన నాయకులు నల్లమల రవికుమార్, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చల్లా దామోదర్‌రెడ్డి, టిడిపి క్లష్టర్ కోఅర్డినేటర్ గిరీశ్వరరెడ్డి, మండల కన్వీర్ కడియం వెంకటేశ్వర్ల యాదవ్, సర్పంచ్‌లు క ృపమ్మ, మోటు బాలయ్య, బాలమద్దిలేటి, గుండెడ్డి మోహన్‌రెడ్డి, పరమేశ్వరెడ్డి, పిక్కిలి శ్రీనివాసులు, రమణారెడ్డి, రవికుమార్ యాదవ్, జంగాల పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆదాయం ఫుల్.. అభివృద్ధి నిల్..!

- ఆర్టీసీ బస్టాండు ఆవరణలో టెండర్లకు పిలుపు...
- అస్తవ్యస్తంగా మారిన కౌతాళం బస్టాండు
- బస్టాండు ఆవరణం మొత్తం వాహనాలు, బ్యానర్లు అడ్డు
- బీజేపీ మండల నాయకులు రామచంద్ర



**కౌతాళం, సెప్టెంబర్20, ప్రభాతవార్త;**

మండలకేంద్రమైన కౌతాళంలోని ఆర్టీసీ బస్టాండుకు ఆదాయం ఫుల్.. అభివృద్ధి, సౌకర్యాలు నిల్ అన్న చందంగా మారింది. బస్టాండులో అభివృద్ధి అస్తవ్యస్తంగా మారింది. బస్టాండు ఆవరణలో వాహనాలు, బ్యానర్లు అడ్డుగా ఉన్నాయి. ఇటీవల బస్టాండుకు ఆర్టీసీ అధికారులు టెండర్లకు పిలుపునిచ్చారు. వివరాల్లోకి వెళితే.... ఆర్టీసీ బస్టాండుకు ఇరువైపులా ఉన్న ఖాళీ స్థలాలకు టెండర్లు వేసేందుకు తేదీని ప్రకటించారు. ఈ



విషయంపై కౌతాళం బీజేపీ మండల నాయకులు రామచంద్ర మాట్లాడుతూ బస్టాండు అభివృద్ధిపై లేని ఆతురత టెండర్లపైన ఎందుకు అని ప్రశ్నించారు. బస్టాండుకు ఇరువైపులా బ్యానర్లు, బస్టాండు ఆవరణలో ప్రయివేట్ వాహనాల స్టాండింగ్, దుకాణదారులు, వ్యాపార నిర్వహన ఎలా కొనసాగించాలి, బస్టాండు ముందు గల రోడ్డు చినుకు పడితే చిత్తడి చిత్తడిగా గుంతల మయంగా మారుతుంది. ఇలాంటి వాటిపై దృషి పెట్టకుండా ఆదాయం వచ్చే వాటిపై దృష్టి పెడితే టెండర్ ద్వారా దక్కించుకున్న దుకాణదారుల పరిస్థితి ఏమిటని పత్రికా ముఖంగా ఆర్టీసీ అధికారులను ప్రశ్నించారు. సౌచాలయాలు, బోరునీటి సౌకర్యాలు అన్నీ సమకూర్చారు. ఇంతవరకు ప్రారంభంకాకుండా ఎందుకు వేచి ఉన్నారు. శౌచాలయాలకు ఎందుకు టెండర్లు వేయలేదు. బస్టాండుకు ఇరువైపులా ఉన్న సమస్యను పరిష్కరించి టెండర్లు పున: ప్రారంభిస్తే బాగుంటుందన్నారు.

## టిడిపితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

:- ఎమ్మెల్యే కెఈ శ్యాంబాబును కలిసిన గోవిందన్న

**చిప్పగిరి, సెప్టెంబరు 20, ప్రభాతవార్త**



టిడిపితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని చిప్పగిరి మాజీ సర్పంచ్, టిడిపి సీనియర్ నాయకుడు గోవిందన్న పేర్కొన్నారు. శుక్రవారం పత్తికొండ ఎమ్మెల్యే కెఈ శ్యాంబాబును చిప్పగిరి మాజీ సర్పంచ్ సి గోవిందన్న మర్యాద పూర్వకంగా కలిసినట్లు తెలిపారు. చిప్పగిరిలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ పత్తికొండలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ఎమ్మెల్యే కెఈ శ్యాంబాబును కలిసి పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించినట్లు తెలిపారు. అలాగే పలు విషయాలపై కూడా చర్చించినట్లు పేర్కొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత..!

– సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్



**ఆదోని, సెప్టెంబరు 20, ప్రభాతవార్త**

పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ అన్నారు. శుక్రవారం ఆదోని డివిజన్ ఎమ్మిగనూరు మండలం కోటేకల్ గ్రామ సమీపం నందు నగరవనంలో అటవీశాఖ వారి ఆద్వర్యంలో స్వచ్ఛతాహి సేవా 2024 కార్యక్రమంలో భాగంగా అమ్మ పేరుతో సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ మొక్కను నాటారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరు ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలన్నారు. మొక్కలు నాటడం వలన పర్యావరణం కాలుష్యం కాకుండ వర్షాలు సంవృద్దిగా పడతాయన్నారు. కావున ప్రతిఒక్కరు మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆదోని రేంజ్ ఆఫీసర్ తేజస్వి, తహశీల్దార్ శేషఫణి, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ రామచంద్ర, బిటి ఆఫీసర్ అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ, ఎమ్మెల్యేలను కలిసిన కమిషనర్



**కర్నూలు మున్సిపల్, సెప్టెంబర్ 20, ప్రభాతవార్తః**

కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, పాణ్యం, కోడుమూరు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు గౌరి చరితారెడ్డి, బొగ్గుల దస్తగిరిలను వారి వారి నివాసాల్లో శుక్రవారం నగర పాలక సంస్థ కమిషనర్ ఎస్ రవీంద్రబాబు మర్యాదపూర్వకంగా కలిశారు.

## గిరమ్మకు నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి



**మద్దికెర, సెప్టెంబరు 20, ప్రభాతవార్త**

వైసిపి నాయకులు, మద్దికెర మాజీ సర్పంచ్ కొత్తపేట వెంకటేశ్వరరెడ్డి తల్లి గిరమ్మ శుక్రవారం అనారోగ్యంతో మృతిచెందడంతో పత్తికొండ మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి గిరమ్మ భౌతికదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈమెతో పాటు జడ్‌పిటిసి మురళీధర్‌రెడ్డి, సర్పంచ్ బండారు సుహాసిని, ఎంపిపి అనిత యాదవ్, డిఎస్ శ్రీనివాసులు, బండారు ఆంజనేయులు, ఎంపిటిసి గద్దల అంజి, చిట్టి తదితరులు నివాళులర్పించారు.

## ఫారెస్టు నాటుసారా స్థావరాలపై పోలీసుల దాడి

నంద్యాల, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త: జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా ఆదేశాలల మేరకు డోన్ డియస్పీ పి. శ్రీనివాస్, ప్యాపిలి సర్కిల్ సి.ఐ. వెంకట్రామిరెడ్డి పర్యవేక్షణలో జలదుర్గం ఎస్సై నాగార్జున రాబడిన సమాచారం మేరకు డి.రంగాపురం గ్రామం ఫారెస్టు నాటు సారా స్తావరాలపై శుక్రవారం దాడులు నిర్వహించి భారీగా నాటుసారా, బెల ం ఊటను ధ్వంసం చేశారు. 100 లీటర్ల నాటుసారాను సీజ్ చేసి ఎరుకల ఈశ్వరయ్య, ఎరుకుల శంకర్, అను వ్యక్తులు తప్పించుకొని పారిపోయారని వారిపై కేసు నమోదు చేసినట్లుగా పోలీసులు తెలలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు, నాటుసారా తయారు చేసిన అమ్మిన , అక్రమ రవాణా చేసిన కఠిన చర్యలు పీడి యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందని వారు తెలిపారు.

## ఎస్సీ, ఎస్టీ కేసులలో.. నిర్లక్ష్యం తగదు

: పోలీసు, రెవెన్యూ శాఖలు సమన్వయంతో పనిచేయాలి
: బాధితులకు రిలీఫ్, ఇతర ప్రయోజనాలను త్వరగా అందించాలి
: జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



**కర్నూలు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త :**

ఎస్సీ, ఎస్టీ అత్యాచార కేసుల విచారణలో నిర్లక్ష్యం ఉండకూడదని, పెండింగ్ లో ఉన్న కేసుల విచారణ త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పోలీస్ అధికారులను అదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అత్యాచార కేసుల విచారణ వేగవంతం కావడానికి పోలీస్, రెవెన్యూ అధికారుల మధ్య సమన్వయం ఉండాలన్నారు. పెండింగ్ లో ఉన్న కేసులకు సంబంధించి పోలీస్, రెవెన్యూ శాఖలు ప్రత్యేకంగా రిజిస్టర్ లు నిర్వహించి, పరస్పరం కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఎప్పటికప్పుడు కేసుల విచారణ స్థితిపై సమీక్షలు చేసుకోవాలని సూచించారు. బాధితులకు త్వరితగతిన రిలీఫ్, ఇతర ప్రయోజనాలను అందించే విషయంలో వేగంగా స్పందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇప్పటి వరకు మానిటరీ రిలీఫ్ రూ.1.35 కోట్లు అందించామన్నారు. పెండింగ్ లో ఉన్న రిలీఫ్ మొత్తాన్ని త్వరితగతిన మంజూరు చేసేందుకు సంబంధిత శాఖల ఉన్నతాధికారులకు డి.ఓ లెటర్ పంపాలని కలెక్టర్ ఆదేశించారు.

అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న కేసులపై కలెక్టర్ ఆదోని, ఎమ్మిగనూరు, పత్తికొండ, దిశా డిఎస్పీలతో సమీక్షించారు.. 63 కేసులు పెండింగ్ లో ఉంటే ఇందులో ఎన్ని ఛార్జ్ షీట్ ఫైల్ అయ్యాయి, ఎందుకు పెండింగ్ ఉన్నాయి అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. చాలా వరకు ఛార్జ్ షీట్స్ ఫైల్ అయ్యాయని, చాలా రోజుల నుంచి పెండింగ్ లో ఉన్న కేసులను కూడా త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కోర్టులో మిస్సింగ్ రికార్డ్స్ కు సంబంధించి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎస్పీకి సూచించారు. అలాగే హై కోర్టు స్టే లో ఉన్న కేసుల పై డి.ఓ లెటర్ పంపించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య మాట్లాడుతూ సుమోటో క్యాస్ట్ సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ కు సంబంధించి తప్పుగా జారీ అయ్యాయని వచ్చిన ఫిర్యాదుల మేరకు ఫీల్డ్ లెవెల్ లో మరల ఒకసారి క్యాస్ట్ సర్టిఫికెట్ రీ వెరిఫికేషన్ జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డిఆర్ఓ చిరంజీవి, కర్నూలు నగర పాలక సంస్థ కమిషనర్ రవీంద్ర బాబు, కర్నూలు ఆర్డీవో శేషి రెడ్డి, పత్తికొండ ఆర్డిఓ రామలక్ష్మి, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి రంగ లక్ష్మిదేవి, కర్నూల్, ఎమ్మిగనూరు, ఆదొని, పత్తికొండ ఎస్డిపిఓలు, జిల్లా స్థాయి అధికారులు, డివిఎమ్ సి సభ్యులు చిటికెల సామ్యూల్, రాజశేఖర్, శాంతి కుమార్, నవీన్, రాజు, ఊట్ల రమేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకోవాలి

– ఆళ్లగడ్డ డీఎస్పీ కె.రవికుమార్



**కొలిమిగుండ్ల, సెప్టెంబర్20, ప్రభాతవార్త:**

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకోవాలని వాటిని సాధించేందుకు కష్టపడి చదవాలని ఆళ్లగడ్డ డీఎస్పీ కె.రవికుమార్ సూచించారు. శుక్రవారం కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డి.శ్రీనివాసులు అధ్య క్షతన విద్యార్థులకు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆళ్లగడ్డ డీఎస్పీ కె.రవికుమార్ పాల్గొన్నారు. ఈ సందర్బంగా డీఎస్పీ రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థి దశ చాలా కీలకమైందని తల్లిదండ్రుల పట్ల, గురువుల పట్ల మంచి గౌరవ భావాన్ని కలిగి ఉండాలని ఉన్నత లక్ష్యాలను చేరుకోవడానికి కష్టపడి చదవాలని సూచించారు. అలాగే విద్యార్థులకు బయటి వ్యక్తులతో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే వాటికి తగిన పరిష్కార మార్గం చూపుతామని ఆయన తెలిపారు. కళాశాలకు తమ సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలియజేశారు. అనంతరం కొలిమిగుండ్ల సీఐ రమేష్‌బాబు మాట్లాడుతూ ఇంటర్మీడియేట్ దశలో విద్యార్థులు మంచి మార్గంలో పయణించినట్లయితే మంచి భవిష్యత్తు ఉంటుందని విద్యార్థులు మంచి క్రమశిక్షణ కలిగి ఉండాలని తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుపెట్టుకుని మంచిగా చదువుకోవాలని సూచించారు. అనంతరం డీఎస్పీ రవికుమార్, సీఐ రమేష్‌బాబును కళాశాల అధ్యాపకులు, సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సీనియర్ అధ్యాపకులు శ్రీనివాసరెడ్డి, సి.రామకృష్ణ, ఎస్.బాలఓబన్న, సి.నాగమల్లేషుడు, డి.రాజా, దిలీప్ కుమార్, ఓబయ్య, భాస్కర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పి.యన్.డి.టి, యాక్ట్‌పై జిల్లాస్థాయి సమావేశం

**నంద్యాల, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:** పట్టణంలోని వైద్య ఆరోగ్యాశాఖ చాంబర్ నందు జిల్లా వైద్యాధికారి డాక్టర్ . ఆర్.వెంకటరమణ ఆధ్వర్యంలో శుక్రవారం పిసి మరియు పియన్‌డిటి యాక్ట్‌పై జిల్లా స్తాయి అడ్వైజర్ కమిటీ, ఫ్టీమెంబర్ ఆప్రో ఫ్రీ ఎట్ ఆథారిటి కమిటీ సమావేశం జరిగింది. ఈ సంధర్బంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతు ప్రీ కాన్సెప్షన్ మరియు ప్రీ నేట్ దయాగ్నోస్టిక్ చట్టం 1994 అనేది భ్రూణహత్యలు ఆపడానికి మరియు భారతదేశంలో క్షీణిస్తున్న లింగ నిష్పత్తిని అరికట్టడానికి రూపొందించబడిన భారత పార్లమెంట్ చట్టం. ఈ చట్టం ప్రీ నేటల్ లింగ నిర్ధారణను నిషేధించిందని ఆయన తెలిపారు. ఇంగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించిన వారిపై అట్టి పరీక్షలు జరపమని కప్రోత్సాహించే దంపతుల పైన వ్లెడి చేసే పరీక్ష కేంద్రాలపై చట్టరిత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు, భేటి బచావో బేటి పడావో నినాదాన్ని ప్రోత్సాహించాలన్నారు. నంద్యాల జిల్లాలో లింగ నిష్పత్తి చా తక్కువగా ఉందని పిసి.పిఎన్‌డిటి యాక్ట్ మరియు ఎటిపి యాక్ట్‌ని బలోపితం చేసి లింగ నిష్పత్తిఅభివృద్ధి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డా.రాజశేఖర్, డా.పద్మజ, గైనకాలజిస్టు డా.అరుణ, ఎన్.జి.ఓలు రామరావు, పాల్ రాజరావు, రవీంద్ర నాయక్, ఇన్‌చార్జ్ డిఇఎంఓ మద్దిలేటి, ఆరోగ్య విద్యా భోధకుడు వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ఉరివేసుకొని మహిళా ఆత్మహత్య

**నందవరం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్తః**



ఆరోగ్యపరిస్థితి బాగోలేక మహిళ గృహంలోనే ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుందని స్థానిక ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. వివరాలు నందవరం గ్రామంలోని బిసి కాలనీకి చెందిన కురువ స్రవంతి (24)కి కొసిగి మండలం సజ్జలగూడెం గ్రామానికి చెందిన కురువ రామకృష్ణతో ఐదు సంవత ్సరాల క్రితం వివాహం అయింది. ఆమెకు ఇద్దరు కుమారులు అయితే గత కొద్దికాలం నుండి ఆరోగ్యం బాగలేక మెరుగైన చికిత ్స కోసం పలు ఆరోగ్యకేంద్రాలలో చూపించిన ఆమె ఆరోగ్య స్థితి వైఫల్యం చెంది కుటుంబ సభ్యులు లేని సమయం చూసి ఇంట్లో ఉన్న ఇనుప రాడ్డుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఆమె తాతగారైన కురువ పెద్ద నాగన్న పోలీస్‌స్టేషన్ తెలిపిన సమాచారం మేరకు ఎఫ్ఐఆర్ (135/2024) నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.

## సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండండి

– డిఎస్పీ రామాంజి నాయక్

: చరవాణిలకు వచ్చే మెసేజ్‌లపై స్పందించకండి
: అంతర్జాలంలో జరిగే మోసాలకు పాల్పడవదండి
: ఆన్‌లైన్ గేమ్‌లకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దు
: ప్రజల యొక్క వ్యక్తిగత వివరాలను గోప్యంగా ఉంచుకునే విదంగా అవగాహన

**ఆత్మకూరు, సెప్టెంబర్20, ప్రభాతవార్త:** సమాజంలో జరుగుతున్న మోసాలను సైబర్ నేరాలను అరికట్టే విదంగా పోలీసుశాఖ పనిచేస్తుందని ఆత్మకూరు పోలీసు సబ్ డివిజన్ అధికారి రామాంజి నాయక్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక డిఎస్పీ కార్యాలయంలో ప్రభాతవార్తతో సైబర్ నేరాలపై ప్రత్యేకించి మాట్లాడారు... ఇప్పుడున్న టెక్నాలాజిలో సైబర్ నేరాలు వెంటనే జరిగిపోతున్నాయని ప్రజలకు గుర్తు చేశారు. చరవాణిలకు వచ్చే మెసేజ్‌లపై ప్రజలు స్పందించకపోతే సైబర్ నేరాలు జరిగే పరిస్థితి లేదని గుర్తు చేశారు. అంతర్జాలంలో జరిగే మోసాలకు చాల మందిప్రజలు మోస పోతున్నారని వివరించారు. ముఖ్యంగా ఆన్‌లైన్ గేమ్‌లపై జీవితాలను సర్వనాశనం చేసుకుంటున్న యువత అప్రమత్తంగా ఉండాలని గుర్తు చేశారు. ప్రజలను మోసం చేసేందుకు రకరకాల యాప్‌లను క్రియేట్ చేసి ప్రజల నుంచి సైబర్ నేరాలకు పాల్పడుతున్న ముఠాలపై పోలీసుశాఖ ప్రత్యేక నిఘా ఉంచిందని సూచించారు. సెల్‌పోన్‌ల ద్వారా వచ్చే మెసేజ్‌లపై స్పందించకుండా తమ వివరాలను జాగ్రత్త పడాల్సిన ప్రజల దగ్గర ఉందని వివరించారు. ప్రస్తుతం నేరాలను అరికడుతూ శాంతి భద్రతాలపై ప్రత్యేక నిఘా ఉంచి ప్రజా శ్రేయోస్సు కోసం పోలీసుశాఖ పనిచేసే విదంగా అడుగులు వేస్తుందని అన్నారు. నేరాలను అరికడుతూ ప్రజలకు మోస పోకుండా పోలీసు సబ్ డివిజన్ పరిధిలో సైబర్ నేరాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టే విదంగా చొరవ తీసుకోపోతున్నామని చెప్పారు.



## మాది పేదల ప్రభుత్వం అందుకే జవాబుదారి తనం అదికం




**నంద్యాల, సెప్టెంబరు 20, ప్రభాతవార్తప్రతినిధి**

మా ప్రభుత్వం పేదలకు సంబందించినది అందుకే మాకు జవాబుదారి తనము అదికముగా ఉంటుందని ప్రజలకు సంక్షేమ పథకాలను అందించే విషయంలో ఎప్పుడు రాజీ పడలేదని రాష్ట్ర న్యాయ, మైనార్టి సంక్షేమ శాఖ మంత్రి యన్‌యండి ఫరూక్ అన్నారు. ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమం నంద్యాల నియోజక వర్గంలో నూనెపల్లె వాటర్ ట్యాంకు దగ్గర నిర్వహించారు. ఇందులో రాష్ట్ర న్యాయశాఖ మంత్రి యన్‌యండి ఫరూక్ పాల్గొన్నారు. ఈ సందర్భముగా అయన మాట్లాడుతూ కేటమి ప్రభుత్వం 100రోజులు పూర్తి చేసుకున్న సందర్భముగా రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టామనా న్నరు. ఈ ప్రభుత్వం అదికారంలోకాజ రాగనే పేదలకు ప్రభుత్వం పించను 3000నుండి 4000 అందించామన్నారు. ల్యాండ్ టైటిల్ యాక్టును రద్దు చేసి ప్రజల అస్తులకు మా ముఖ్యమంత్రి చంద్రబాబు భద్రత కల్పించారని చెప్పారు. ప్రభుత్వంఉద్యోగులకు ప్రతి నెల 1వ తేదిన జీతాలు చెల్లింపు కార్యక్రమంచేపట్టామన్నారు. విజయవాడలో వరద బాదితులను కంటికిరెప్పలాగా 10రోజుల పాటు మా ముఖ్యమంత్రి అదుకున్నారన్నారు. పేదల అకలి తీర్చడానికి రాష్ట్రంలో 100అన్న క్యాటిన్‌లో ఏర్పాటు చేశామన్నారు. ఇటీవల పంచాయితీలకు రూ 1452 కోట్లు మంజూరు చేసి పంచాయితీలకు ప్రాణం పోశామన్నారు. ఏద్రైనా ఉందంటే అది చంద్రన్న కూటమి ప్రభుత్వం పుణ్యమే అన్నారు. నంద్యాల నియోజక వర్గంలో పరిశ్రమలు నెలకొల్పడానికి తన వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. జగన్ పాలనలో అన్ని రంగాలను పూర్తిగా నిర ఈవర్యం చేశారని మంత్రి అన్నారు. కనీసము ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని దుస్థితి గత ఐదు ఏళ్లలో సాగిందన్నారు. ప్రజల అస్తులను కొట్టివేయాలని చూశారని దానిని మేము ఇచ్చిన వెంటనే రద్దు చేశామని చెప్పారు.

## గంజాయి కేసులో పట్టుబడ్డ నిధితులు

– గంజాయి మొక్కలు స్వాధీనం

**పత్తికొండ, సెప్టెంబరు 20, ప్రభాతవార్త**

పట్టణంలోని గుత్తిరోడ్డు కెజిఎన్ ఫంక్షన్ హాలులో ఉత్తర దిశలో గల కంపచెట్ల వద్ద 53 గంజాయి మొక్కలు స్వాధీనం చేసుకుని నిందితులను పట్టుకున్నట్లు సిఐ ఎ జయన్న శుక్రవారం విలేకర్లకు తెలిపారు. ఈ సందర్బంగా స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఆయన మాట్లాడుతూ పత్తికొండ పిఎస్‌లో విధి నిర్వహణలో భాగంగా హాజరుగా ఉండగా గంజాయి అమ్మకం జరుగుతుందని రాబడిన సమాచారం మేరకు తహశీల్దార్, ఇద్దరు విఆర్ఓలతో పాటు ఎస్ఐ, ఏఎస్ఐ, సిబ్బంది కెజిఎన్ ఫంక్షన్ హాలుకు ఉత్తర దిశలో గల కంపచెట్ల వద్ద గంజాయి తాగుతూ ఉన్న ఇద్దరు ముద్దాయిలు ఎ1 ఎస్ అబ్దుల్ కలాం, ఎ2 కురువ మహేష్‌లను అరెస్టు చేసి ఇద్దరు మైనర్ బాలురును నిర్బంధించి వారి వద్ద నుండి 50గ్రామాల ఎండిన గంజాయి ఆకులు మరియు ఎ2 కురువ మహేష్ వద్ద రెండు మోటర్ సైకిళ్లను స్వాధీనం చేసుకుని నేరస్తులను ఇద్దరు మైనర్ బాలురులను న్యాయస్థానం ముందు హాజరు పరిచినట్లు తెలిపారు. అలాగే గొల్ల ఎండే బజారప్ప ముద్దాయిని అదుపులోకి తీసుకుని అతని వద్ద నుండి పంచాయతీదారుల సమక్షంలో కైరుప్పుల గ్రామంలోని ముద్దాయి పొలంలో గల 53 గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకుని ముద్దాయిని న్యాయస్థానంలో హాజరు పరిచామన్నారు.

## సిబిజి ప్లాంట్‌ను పరిశీలించిన కమిషనర్

**కర్నూలు మునిస్పల్, సెప్టెంబర్ 20, ప్రభాతవార్తః**

గార్గేయపురం డంప్‌యార్డులో ఏర్పాటు చేయనున్న కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ (సిబిజి) స్థలాన్ని నగరపాలక కమిషనర్ ఎస్ రవీంద్రబాబు శుక్రవారం పరిశీలించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ప్రతియేటా టన్నుల కొద్ది వ్యర్థాలు ఉత్పత్తి అవుతుండడంతో భూమి కలుషీతమయి పోతుందని దానికి పరిష్కారం చెత్త నుండి బయోగ్యాస్ తయారుచేసే సిబిజి ప్లాంట్ ఏర్పాటుకు త్వరితగతిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో ఆరోగ ్యధికారి విశ్వేశ్వర్‌రెడ్డి, ఎంఈ షాకిర్, ఏఈ దినేష్, టౌన్ సూపర్‌వైజర్ షబ్రీష్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీల పక్షపాతి నారా చంద్రచంద్రబాబు నాయుడు

**కర్నూలు హాస్పిటల్, సెప్టెంబర్ 20, ప్రభాతవార్తః**

బీసీలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని కేంద్రానికి పంపడం, బీసీ రక్షణ చట్టానికి విధి విధానాలు తయారుచేసి అమలుకు తీర్మాణించడం ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బీసీల పక్షపాతిగా మారని టిడిపి బీసీ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ కనీ ్వనర్ వై నాగేశ్వర్‌యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిన్న జరిగిన క్యాబినెట్ సమావేశంలో బీసీ కులాలకు ప్రాధాన్యత ఇచ్చిన సందర్బంగా వై నాగేశ్వర్‌యాదవ్, సోమిశెట్టి వెంకటేశ్వర్లు, అకేపోగు ప్రభాకర్, సత్రం రామకృష్ణుడుల ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా



చంద్రబాబు నాయుడుకు, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్బంగా వారి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బీసీ కార్పొరేషన్‌కు పూర్వవైభవం తెచ్చి, విదేశీ విద్య, ఎన్టీఆర్ ఉన్నత విద్యా శిక్షణ, బీసీ స్టడి సర్కిల్స్‌కు నిధులు కేటాయింపునకు ప్రతి జిల్లాలో బీసీ భవనాల నిర్మాణం కొరకు గీత కార్మికులకు 10శాతం మద్యం షాపులు కేటాయించిందుకు, తొలి నామినేటెడ్ పదవి బీసీ కులానికి ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తు బీసీ కులాలు ఎప్పుడు తెలుగుదేశం పార్టీకి అండగా నిలుస్తాయని పేర్కొన్నారు.